సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
శనివారం 9, నవంబర్ 2024
8 పేజీలు



## ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు...



7వ పేజీలో...



## షిరిడి సాయి మందిరంలో శివాభిషేకం

7వ పేజీలో...



- జోరుగా సాగుతున్న తాకట్టు దందా
- జూదరులే టార్గెట్
- మితిమీరుతున్న మిత్తి
- నడ్డి విరుస్తున్న వడ్డీ
- వివాదాలకు కారణమవుతున్న తాకట్టు వ్యవహారం

# తాకట్టు... ఇదో కనికట్టు

చర్ల, సూర్య (మేజర్ న్యూస్)- చర్ల మండలంలో వాహనాల తాకట్టు వ్యాపారం అనధికారికంగా జోరుగా సాగుతోంది. కొందరు అత్యాశాపరులు అధిక వడ్డీలకు ఆశపడి వాహనాల పత్రాలు చూడకుండానే తనఖా పెట్టుకుని పలు వివాదాలకు కారణమవుతున్నారు. వీరు తీసుకుంటున్న వడ్డీ రేట్లు చూస్తే అమ్మో ఇంత వడ్డీనా అనిపిస్తుంది. సాధారణంగా వస్తువులు తనఖా పెట్టుకునే వారు నెలకొకసారి వడ్డీ తీసుకుంటారు. కానీ ఈ అత్యాశాపరులు మాత్రం రోజువారీ వడ్డీలు తీసుకుంటూ వాహనాలు తాకట్టు పెట్టినవారి నడ్డి విరుస్తున్నారు. వారు అప్పుగా ఇచ్చే సొమ్ముకు అదనంగా రెండు రోజులకో, వారం రోజులకో వెయ్యి లేదా రెండు వేల రూపాయలు కలిపి ఇచ్చే విధంగా ఒప్పందం చేసుకుంటున్నారు. అనుకున్న రోజు దాటితే వడ్డీ రెండింతలు మూడింతలు చేసి అసలు కంటే వడ్డీని పెంచి చివరాఖరుకు వాహనాలను స్వాధీనం చేసుకుంటున్నారు. వడ్డీ వ్యాపారం నిర్వహించడానికి అనుమతులు కావలసి ఉండగా వాహనాలను తనఖా పెట్టుకునే వారు మాత్రం ఎటువంటి అనుమతులు లేకుండానే తమ వ్యాపారాన్ని ఎటువంటి ఆటంకం లేకుండా నిర్వహించడం గమనార్హం.

2లో




# ఘనంగా విద్యాప్రధాత గుండాల కృష్ణ జన్మదిన వేడుకలు

విద్యార్థుల సమక్షంలో యన్.బి.ఐ.టి., ఆర్.జె.సి. విద్యా సంస్థల అధినేత సంబురాలు



ఖమ్మం సూర్య బ్యూరో న్యూస్ : అక్షరానికి అక్షర రూపం ఇచ్చిన ప్రముఖ విద్యావేత్త గుండాల కృష్ణ జన్మదిన వేడుకలు శుక్రవారం యస్.బి.ఐ.టి కళాశాల ప్రాంగణంలో విద్యార్థులు, అధ్యాపకుల సమక్షంలో వేడుకగా నిర్వహించారు. ఖమ్మంలో విద్యాసంస్థలను ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన ఇంజనీరింగ్ విద్యను దగ్గర చేసి ఎందరి జీవితాలనో తీర్చి దిద్దారని కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు, అధ్యాపకులు కొనియాడారు. కేవలం విద్య మాత్రమే సామాన్యుల జీవితాలను మార్చగలదని నమ్మి ఎన్ని ఇబ్బందులు ఎదురైనా విద్యాసంస్థలను ఏర్పాటు చేసారని కృష్ణ ఈ సందర్భంగా తెలిపారు. తన నమ్మకాన్ని ఏమాత్రం ఒమ్ము చేయకుండా తమ విద్యార్థులు వివిధ శాఖలలో, హెూదాలలో స్థిరపడటం తనకు ఆనందాన్ని ఇస్తుందని వారు తెలిపారు.

2వ పేజీలో...

# ఉల్లాసంగా... ఉత్సాహంగా

సెయింట్ మేరీస్ పాఠశాల విద్యార్థుల విహారయాత్ర

విద్యార్థుల్లో మానసిక ఒత్తిడిని తగ్గించేందుకే ఈ విహారయాత్ర...

హెచ్ఎం సిస్టర్ రూబీ



కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)- జరగనున్న పదో తరగతి పరీక్షల్లో విద్యార్థుల్లో మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు, మానసిక ఉల్లాసాన్ని పెంపొందించేందుకు విహారయాత్రలు దోహదపడు తాయని సెయింట్ మేరీస్ పాఠశాల హెచ్ఎం సిస్టర్ రూబి అన్నారు.

2లో



# నవంబర్ 14 నుంచి నేను నా మధిర క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం ప్రారంభించాలి

- ప్రతి ఇంటికి తడి, పొడి చెత్త సేకరణకు చెత్త బుట్టల పంపిణీ
- రాయపట్నం బ్రిడ్జి నుంచి రైల్వే బ్రిడ్జి వరకు రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం
- పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక చర్యలు
- మధిర మున్సిపల్ కార్యకలాపాలపై అధికారులతో సమీక్షించిన ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క



6లో



# విద్య, వైద్యానికి ప్రభుత్వం పెద్దపీట...

- ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులతో అత్యుత్తమ బోధన.. మంత్రి పొంగులేటి
- తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రి
- విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన మంత్రి పొంగులేటి

6లో

సూర్య
www.suryaa.com
శనివారం 9, నవంబర్ 2024

# ఘనంగా విద్యాప్రధాత గుండాల కృష్ణ జన్మదిన వేడుకలు








మొదటి పేజీ తరువాయి

తమ కళాశాల విద్యార్థులు ప్రయోజకులై ఉన్నత స్థాయిలో ఎదిగిన ప్రతి రోజు తన పుట్టిరోజేనని కృష్ణ అభిప్రాయపడ్డారు. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ నేర్పించిన క్రమశిక్షణ మన భవిష్యత్తుకు ఒక దిక్సుచిలా ఉపయోగపడుతుందని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా|| జి. ధాత్రి తెలిపారు. క్రమశిక్షణ కలిగిన జీవితమే విలువైన జీవితమని వారు అభిప్రాయ పడ్డారు. కళాశాల ప్రిన్సిపల్ డా|| జి. రాజ్ కుమార్ మాట్లాడుతూ విద్యను వ్యాపారంలా కాకుండా ఒక తపస్సు లా నిర్వహిస్తున్న కృష్ణను అందరు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కష్టపడ్డ వారికి విజయం చేరువ అవుతుందనటానికి చైర్మన్ కృష్ణ ఒక ఉదాహరణ అని వారు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులు, హెచ్.ఒ.డి.లు, డైరెక్టర్ల సమక్షంలో గుండాల కృష్ణ కేక్ కట్చేసి తన ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా మాజీ డి.సి.సి.బి చైర్మన్ కూరాకుల నాగభూషణం తో పాటు కళాశాల అకాడమిక్ డైరెక్టర్స్, గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా|| ఎ.వి.వి. శివ ప్రసాద్, డా|| యస్. శ్రీనివాసరావు, డా|| జె. రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు





పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు

**చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)–** మండల కేంద్రంలోనిమంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ నాయకులు చీకటి కార్తీక్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి, తూము చౌదరి, కోనేరు చిన్ని కలిసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీతారాములు మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపేందుకు సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుంటున్న నాయకుడు రేవంత్ రెడ్డి అని అన్నారు. కాంగ్రెస్ అభివృద్ధిని చూసి ఓర్వలేక కొందరు కాకుల్లా అరుస్తున్నారని ఘాటుగా విమర్శించారు. గత పదేళ్ల తుగ్లక్ పాలనలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి పదేళ్లపాటు అటు రాష్ట్రాన్ని ఇటు నియోజకవర్గాన్ని అతలాకుతలం చేశారని విమర్శించారు. గత పదేళ్లలో కేసీఆర్ పాలనకు ఎదురొడ్డి పోరాడి ప్రజల చేత శభాష్ అనిపించుకుని ప్రజా పాలన చేస్తున్న రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంత్ రావు, పెదబాబు, భాగం మోహన్ రావు, కౌన్సిలర్‌లు వై శ్రీనివాస్ రెడ్డి, తలుగు అనిల్, మాజీ ఏఎంసి చైర్మన్ భూక్య రాంబాబు, సుందర్ లాల్ కోరి, బాలపాసి, మహిళా నాయకులు వాణిరెడ్డి, హైమావతి, పద్మ, శాంతి, ఓబీసీ పట్టణ అధ్యక్షులు జయ ప్రకాష్, బొబ్బల వెంకట్, గుగులోత్ కిషన్, భూపతి అశోక్, మైనారిటీ నాయకులు మహమ్మద్ గౌస్, రియాజ్, అయూబ్ ఖాన్, గోబ్రియా నాయక్, సత్యనారాయణ రెడ్డి, సంపత్, యువజన కాంగ్రెస్ నాయకులు వెంకటేష్, మతిన్, వెంకట్, షఫీ తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్‌పై దుష్ప్రచారాలు నమ్మవద్దు

## వినియోగదారులు నిర్భయంగా పెట్రోల్, డీజిల్ లను వాడవచ్చు

## ఐఓసి వరంగల్ డివిజన్ సేల్స్ మేనేజర్ సురేష్



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** ఇండియన్ ఆయిల్ వారు ఉత్పత్తి చేసే డీజిల్, పెట్రోల్ లపై కొందరు చేస్తున్న దుష్ప్రచాలను నమ్మవద్దని, వినియోగదారులు నిర్భయంగా ఇండియన్ ఆయిల్ ఉత్పత్తులను వాడవచ్చునని ఐ ఓ సి వరంగల్ డివిజన్ సేల్స్ మేనేజర్ సురేష్, కొత్తగూడెం సేల్స్ అసిస్టెంట్ మేనేజర్ సతీష్ పేర్కొన్నారు. శుక్రవారం జరిగిన పెట్రోల్, డీజిల్ వినియోగదారుల అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడారు. ఇండియన్ ఆయిల్ సంస్థ కేంద్ర ప్రభుత్వం నిబంధనలను పాటిస్తుందని, వారి సూచనల మేరకు డిజిల్ లో ఏడు శాతం బయో డీజిల్ కలపడం జరుగుతుందని, దీని మూలంగా రంగు కొంచెం మారుతుందన్నారు. పెట్రోల్, డీజిల్ ల నాణ్యత విషయంలో ఎవరికైనా అనుమానం వస్తే బంకులో చెకింగ్ ఫిల్టర్ కాగితం అందుబాటులో ఉంటుందని, ఆ కాగితంపై కొంత పెట్రోల్ పోసి చెక్ చేసుకోవచ్చని తెలిపారు. ఒకవేళ తూకం తక్కువ వస్తుందని అనుమానం వస్తే లీగల్ మెట్రాలజీ (తూనికలు కొలతలు) వారు ధ్రువీకరించిన కొలత క్యాన్లు బంకులో అందుబాటులో ఉంటాయని, వాటిల్లో పోసి చెక్ చేయించుకోవచ్చునని తెలిపారు. ప్రభుత్వం సూచించిన ప్రకారం డిజిల్‌లో బయో డీజిల్ కలపడం జరుగుతున్నదని, వాతావరణం లో కాలుష్యాన్ని నివారించడం కోసం బయో డీజిల్ కలపాలని ప్రభుత్వం సూచించిందన్నారు. క్వాలిటీ, క్వాంటిటీ లలో ఎలాంటి తేడాలు రావని, ఒకవేళ వినియోగదారులకు అనుమానం వస్తే బంకు యాజమాన్యాన్ని ప్రశ్నించే హక్కు ఉంటుందని వారన్నారు. సంస్థ ఉత్పత్తి చేసే పెట్రోల్ డీజిల్ వివిధ వాహనాలకు వాడుతున్నారని, ఇప్పటివరకు ఇంజన్లు చెడిపోయినట్లు ఎలాంటి కంప్లైంట్స్ రాలేదని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనప్రియ ఫిల్లింగ్ స్టేషన్ యజమాని సతీష్ లాల్ కూడా ఉన్నారు.

# సొసైటీ చైర్మన్ మండే ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)– మండలపరిధిలోని పెనగడప ధాన్యం కొనుగోలు సెంటర్ లో కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను రైతులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం మండే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రైతులకు కోసం రూ 2 లక్షల రుణమాఫీ, కింట ధాన్యానికి రూ 500 లు బోనస్ , అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని తెలియజేశారు. రేవంత్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని , ప్రజలకు సేవ చేయాలని మనస్ఫూర్తిగా కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దలు మోగితే కరుణ, కట్ట సంతోష్, కట్ట సత్యనారాయణ, కట్ట శ్రీనివాసరావు,గోరెబాబు, కట్టా మహేష్, కాకెల్లి రాంబాబు, మన్నే నాగయ్య, పావురాల సాంబ, సంపూర్ణ రామారావు, జలీల్, పాల్గొన్నారు.

# తాకట్టు... ఇదో కనికట్టు

మొదటి పేజీ తరువాయి

వాహనాల ధృవీకరణ పత్రాలు చూడకుండా, అసలు యజమాని ఎవరో తెలుసుకోకుండానే తాకట్టు పెట్టుకుంటుండడంతో ఈ మధ్యకాలంలో పలు గొడవలు కూడా జరిగాయని సమాచారం. ఎక్కువ శాతం ఆన్లైన్ బెట్టింగ్, బయటి ప్రాంతాల్లో లోన బయట అనే పేకాట ఆడేవారు ఎంత వడ్డీ అయినా ఫర్వాలేదంటూ తమ వాహనాలను తనఖా పెడుతున్నట్లుగా సమాచారం. బ్యాంకుల్లో తాకట్టు పెడితే నెలరోజులకు వందకు రెండు రూపాయల చొప్పున ధర్మవడ్డీ తీసుకుంటారు. కానీ వాహనాలను తనఖా పెట్టుకునే దందా చేసేవారు మాత్రం రోజుకు, వారంరోజులకు వడ్డీ అంటూ జలగల్లాగా పీడిస్తున్నారు. అవసరాన్ని ఆసరాగా చేసుకుని వందకు పది రూపాయల వడ్డీ తీసుకునేందుకు కూడా వెనుకాడడంలేదు. కొందరు తమ కుటుంబ సభ్యులకు తెలియకుండా వాహనాలను తాకట్టు పెడుతుండడం, వడ్డీకి డబ్బులు ఇచ్చేవారు బండి యజమాని ఎవరో తెలుసుకోకుండా తనఖా పెట్టుకోవడంతో పలు గొడవలు జరుగుతున్నాయి. కొన్ని పంచాయితీలు పోలీస్ స్టేషన్ వరకూ చేరుతున్నాయి. మండల కేంద్రంలోనే అనధికార తాకట్టు వ్యాపారం ఎక్కువగా జరుగుతుందని, జూదరులు, వారి కుటుంబ సభ్యులే అధిక వడ్డీలకు బలవుతున్నారని సమాచారం. పోలీస్, రెవెన్యూ అధికారులు అనధికారికంగా వాహనాలను తాకట్టు పెట్టుకునే వారిని హెచ్చరించి మరొకసారి అలాంటి దగుల్బాజీ వ్యాపారం చేయకుండా నిరోధించాలని ప్రజలు కోరుతున్నారు.

# ఉల్లాసంగా... ఉత్సాహంగా



మొదటి పేజీ తరువాయి

శుక్రవారం సెయింట్ మేరీస్ పాఠశాలలో చదివే పదవ తరగతి విద్యార్థులతో మణుగూరు లోని పిల్లల పార్కు వద్దకు విహారయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా హెచ్ఎం రూబీ మాట్లాడుతూ విద్యార్థులందరూ కలిసి సంతోషంగా ఉల్లాసంగా.. ఉత్సాహంగా సాగే విహారయాత్రలో విద్యార్థుల్లో ఉన్న రుగ్మతలను తొలగించేందుకు దోహదపడుతుందన్నారు. ఈ విహారయాత్ర ఎంతో పగడ్బందీగా చేపట్టామని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పాఠశాల ఉపాధ్యాయుల ప్రత్యేక పర్యవేక్షణలో నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులందరూ క్రమశిక్షణతో ఐక్యతతో సంతోషంగా విహారయాత్ర గడుపుకొని రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కేటీపీయస్ కో–ఆపరేటివ్ క్రెడిట్ సొసైటి సభ్యులకు లాభాల వాటా పంచాలి

## డిసిఓ ను కోరిన ( హెచ్-142) యూనియన్



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** కేటీపీయస్ కో–ఆపరేటివ్ క్రెడిట్ సొసైటి సభ్యులకు లాభాల వాటా పంచాలని తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (హెచ్142) రాష్ట్ర అధ్యక్షుడు కె.వి.రామారావు ఆధ్వర్యంలో శుక్రవారం కొత్తగూడెంలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ ఆఫీసర్ ను కలిసి వినతి పత్రం ఇచ్చారు. గత 5 సంవత్సరాల నుండి కేటీపీఎస్ కో–ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ పాలకవర్గం సభ్యుల లాభాల వాటాను పంచలేదని ఈలోగా పాలకవర్గం కాల పరిమితి ముగిసినట్లు జిల్లా కోపరేటివ్ అధికారి ప్రకటించినట్లు తమ యూనియన్ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. గత పాలకవర్గం నుంచి ముగ్గురు సభ్యులతో కూడిన త్రీ మెన్ కమిటీ నియమిస్తూ సొసైటీ సభ్యులకు నేరుగా వ్యక్తిగత బ్యాంక్ అకౌంట్లకు " ప్రాఫిట్ షేర్" ను వేసేలా చర్యలు తీసుకోవాలని రామారావు కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు డి సత్యరాజ్ స్టీవెన్, వెంపటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ...



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) –** మండల పరిధిలోని నాగపల్లి సెక్టార్ గండగులపల్లి రైతు వేదిక వద్ద జిసిసి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పంటను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ఉద్దేశంతో రైతుల శ్రేయస్సు కోసం దాన్ని కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామన్నారు. ఈ క్రమంలోనే రైతులు దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని రైతు పండించిన పంటను ప్రభుత్వమే కొనుగోలు చేసి గిట్టుబాటు ధర కల్పిస్తుందని ఆయన అన్నారు. ఈ దిశలో దాన్యం కొనుగోలు విషయాలలో చెల్లింపులు అలసత్వం లేకుండా త్వరగతిన జరగాలని జిసిసి అధికారులకు సూచించారు. పంటల తరుగు విషయంలో రైతులను ఇబ్బంది పెట్టొద్దన్నారు. ఈ కార్యక్రమంలో జిసిసి అధికారులు, మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## టిఎంఆర్పిఎస్ మండల పట్టణ కమిటీల ఎన్నిక ప్రశాంతం

### జిల్లా అధ్యక్షులు మేకల శ్యామ్



**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్‌న్యూస్)–** ఇల్లందు పట్టణ, మండల టిఎమ్ఆర్పిఎస్ కమిటీల ఎన్నిక చాలా ప్రశాంతంగా జరిగిందని మేకల శ్యామ్ శుక్రవారం తెలిపారు. టిఎంఆర్పిఎస్ ఇల్లందు పట్టణ గౌరవ అధ్యక్షులుగా మోసయ్య, మాదిగ యువసేన ఇల్లందు పట్టణ అధ్యక్షులు మెంతన ప్రకాష్ మాదిగ, మాదిగ యువసేన ఇల్లందు మండల అధ్యక్షులు అంబోజు శశాంక్ బాబు మాదిగ, మాదిగ మహిళా మండల అధ్యక్షురాలుగా పెరుక కవిత మాదిగ, ఇల్లందు మండల టిఎంఆర్పిఎస్ జిల్లా కమిటీ సహాయ కార్యదర్శిగా రామయ్య మాదిగ లను నియమించడం జరిగిందని శ్యామ్ తెలిపారు. టిఎంఆర్పిఎస్ కమిటీ సభ్యులుగా ఎన్నికైన వారు సంఘంలో చాలా కీలకంగా పనిచేస్తూ అన్ని సంఘంలో అభివృద్ధి కోసం రాష్ట్ర,ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ అమలు చేసే వరకు నిరంతరం కొనసాగించాలని కోరారు.

## ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుక

### కేక్ కత్తిరించి స్వీట్ లు పంచుకున్న కాంగ్రెస్ నాయకులు



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ ను కత్తిరించి స్వీట్ లు పంచుకున్నారు. కాంగ్రెస్ అధినేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున కార్గే సూచనలతో తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ప్రజల ఆశీస్సులతో రేవంత్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ తరఫున పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నున్నా రంగారావు, ధారావత్ రాంబాబు, చౌడం నరసింహారావు, కొదుమూరి కోటేశ్వరరావు, వేల్పుల నరసింహారావు, నున్న కృష్ణయ్య, పోతురాజు నాగరాజు, మోదుగు రామకృష్ణ, షేక్ మహబూబ్, ధారావత్ నాగేశ్వరరావు, నవీన్ రాథోడ్, రామకృష్ణ నాయుడు, కోట కుమార్ బాబు, హతిరామ్, కొలిపాక వెంకటేశ్వర్లు, రామిశెట్టి నాగేశ్వరరావు, మాడుగుల నాగరాజు, రాంబాబు, ప్రియాంక, రోజా, సుమలత, అజయ్, లక్ష్మీనారాయణ, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మండల పాస్టర్స్ నూతన కమిటీ ఎన్నిక..



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)–** మండల పరిధిలో నెమలిపేట గ్రామంలో ఆదివాసీ పాస్టర్ సంఘం అధ్యక్షుడు కోంద్రు శ్యామ్ అధ్యక్షతన మండల పాస్టర్స్ కమిటీ ఎన్నిక శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ సంఘం మండల అధ్యక్షులుగా ఇఫ్రాయెల్, ఉపాధ్యక్షులుగా డేవిడ్ రాజ్, ప్రధాన కార్యదర్శిగా జాన్ బాబు, జాయింట్ సెక్రెటరీగా తిమోతి, కోశాధికారిగా జోయల్, గౌరవ అధ్యక్షుడిగా సీనియర్ పాస్టర్ సిహెచ్ దేవయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను అలవరుచుకోవాలి : జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

### పోలీస్ అధికారులు, సిబ్బందికి యోగా తరగతులు ఏర్పాటు



**కొత్తగూడెం క్రైమ్,సూర్య (మేజర్ న్యూస్)–** యోగా,ధ్యానం వంటివి అలవాటుగా చేసుకుని నిత్యం సాధన చేస్తే మానసిక ప్రశాంతతతో పాటు దైనందిన కార్యక్రమాలలో ఉత్సాహంగా,చురుకుగా పాల్గొనవచ్చనని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. శుక్రవారం హేమచంద్రాపురం లోని జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు పోలీస్ అధికారులు, సిబ్బందికి యోగా తరగతులను ఏర్పాటు చేసారు. ఈ తరగతులలో కొత్తగూడెం సబ్ డివిజన్లో పనిచేస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది,ఆర్మడ్ రిజర్వు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. నిత్యం విధులలో నిమగ్నమై ప్రజలకు సేవలు అందిస్తున్న పోలీస్ శాఖలోని అధికారులు, సిబ్బంది శారీరక దృఢత్వంతో పాటు,మానసికంగా కూడా దృఢంగా ఉండే విధంగా చేయడంలో భాగంగానే ప్రతి శుక్రవారం యోగా తరగతులను ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఒక ప్రకటనలో వెల్లడించారు. కావున పోలీసు అధికారులు,సిబ్బంది తమ ఆరోగ్యాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఈ తరగతుల ఆవశ్యకత తెలుసుకొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి రెహమాన్,ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ, సీఐలు వెంకటేశ్వర్లు, కరుణాకర్, రమేష్, శివప్రసాద్, ఆర్ఐలు లాల్ బాబు, సుధాకర్, నరసింహారావు, కృష్ణారావు , సిబ్బంది హాజరయ్యారు.

## రైతుల సమక్షంలో సిఎం జన్మదిన వేడుకలు





### గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల కు సన్మానం

### వృద్ధాశ్రమంలో బియ్యం,పండ్లు,బ్రేడ్ పంపిణీ

**అశ్వాపురం సూర్య మేజర్ న్యూస్)–** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను మొండికుంట లోని పార్టీ కార్యాలయం లో మాజీ ఎంపీటీసీ కమటం నరేష్ ఆధ్వర్యంలో రైతుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. కేక్ నీ కట్ చేసి రైతులు ,నాయకులు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గ్రామ పంచాయితీలోని పారిశుద్ధ్య కార్మికులనీ శాలువాలతో సత్కరించి వారికి నిత్యావసర సరుకులు అందజేశారు. అనంతరం సీతారామపురం గ్రామం లోని మానవీయ వృద్ధాశ్రమం లో వృద్ధుల తో కలిసి కేక్ నీ కట్ చేసి వృద్దులకు బియ్యం ,పండ్లు, బ్రెడ్డు అందచేశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు ,యువజన నాయకులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కుతున్న ఎక్సైజ్ శాఖ






### ఇల్లందు లో ఎక్సైజ్ కార్యాలయాన్ని ముట్టడించిన సేవాలాల్ సేన

**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** కళ్ళముందే ఎక్సైజ్ శాఖ ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి పేద ప్రజల రక్తాన్ని పిల్చి కోట్లాది రూపాయలను అర్జిస్తున్న లిక్కర్ మాఫియా కు సహకరించడం క్షమించరాని విషయమని, ఈ దారుణాన్ని కనులారా చూస్తూ కూడా రాజకీయ పార్టీలు సైతం నోరు మెదపకపోవడం వెనక అంతర్యం ఏమిటో ప్రజలందరికీ తెలుసునని సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధారావత్ సురేష్ నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రవి రాథోడ్ పేర్కొన్నారు. శుక్రవారం సేవాలాల్ సేన ఆధ్వర్యంలో ఇల్లందు ఎక్సైజ్ కార్యాలయం ముట్టడి కార్యక్రమం లో వారు మాట్లాడారు. ఇల్లందు ఎక్సైజ్ శాఖ పరిధిలోని ఇల్లందు పట్టణంతో పాటు పలు మండలాలలో మద్యం అమ్మకాలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్నాయని. లైసెన్స్ షాపులకు అనేక ప్రభుత్వ నిబంధనలు ఉన్నప్పటికీ ఆ నిబంధనలకు తూట్లు పొడుస్తూ ధనార్జనే ధ్యేయంగా ఇల్లందు, ఇతర మండల కేంద్రాలలో సిండికేట్ దారులు ప్రత్యేక గోడౌన్లను ఏర్పాటు చేసి, వైన్ షాపుల్లో అమ్మవలసిన మద్యాన్ని బెల్ట్ షాపులకు తరలిస్తున్నారన్నారు. సిండికేట్, బెల్ట్ షాపుల యాజమాన్యం కుమ్మక్కై ఒక్కొక్క క్వాటర్, బీరు బాటిల్లపై సుమారు రూ 50 నుండి 60 లు అదనంగా మద్యం ప్రియులపై భారం మోపుతూ వసూళ్లకు పాల్పడుతున్నారని, మద్యాన్ని అధిక ధరలకు విక్రయించడం వల్ల గిరిజన, ఆదివాసి, దళిత, కూలి, కార్మిక తదితర వర్గాల ప్రజలపై అధిక భారం పడుతుందన్నారు. ఇల్లందు ఎక్సైజ్ శాఖ పరిధిలో ఉన్న గుండాల, ఆళ్లపల్లి, టేకులపల్లి, ఇల్లందు మండలాలు పూర్తిగా ఏజెన్సీ ప్రాంతలలో ఉన్నాయి. ఇక్కడ 1/70 యాక్టు, పిసా చట్టాలు అమల్లో ఉన్నాయి. ఈ చట్టాలకు విరుద్ధంగా ప్రతి గ్రామపంచాయతీలో, ప్రతి మారుమూల ప్రాంతాలలో బెల్ట్ షాపులు అడ్డు అదుపు లేకుండా పుట్టగొడుగుల్లాగా వెలిశాయని, నిరక్షరాశులైన గిరిజనుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని ఎమ్మార్పీ ధరల కంటే అధిక రేట్లకు మద్యాన్ని విక్రయిస్తూ ప్రజల్ని మోసగిస్తున్నారన్నారు. పట్టణ, మారుమూల గ్రామాలలో వీధి, వీధినా అర్ధరాత్రి సమయంలో కూడా మద్యం లభిస్తుందని, దీని వలన ఏజెన్సీ గ్రామాల ప్రజలు ప్రధానంగా యువకులు అధికంగా మద్యానికి బానిసలు కావడం, తద్వారా కుటుంబ తగాదాలు ఎక్కువైపోతున్నాయని వారన్నారు. ఇప్పటికైనా పరిధిలో ఉన్న సిండికేట్ దళారి వ్యవస్థను రద్దు చేసి, వారి ఆగడాలను అరికట్టాలని, లైసెన్స్ వైన్ షాపులో ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎమ్మార్పీ ధరకే మద్యాన్ని ప్రజలకు అందే విధంగా చూడాలని, ప్రతి వైన్స్ షాపుల్లో అన్ని బ్రాండ్ల మద్యాన్ని అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, లేనియెడల జరగబోయే పరిణామాలకు సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులే బాధ్యత వహించవలసి వస్తుందని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో సేవలాల్ సేన రాష్ట్ర కార్యదర్శి భూక్య శ్రీను నాయక్, ధర్మ జాగరణ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు జరపల రామచంద్రనాయక్,రాష్ట్ర ధర్మ జాగరణ సేన ప్రధాన కార్యదర్శి జరపల మంగీలాల్ నాయక్, శివలాల్ సేన జిల్లా ఉపాధ్యక్షులు బోడ రమేష్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్, జిల్లా అధికార ప్రతినిధి భానోత్ నాగరాజు నాయక్, జిల్లా కార్యదర్శిబాదావత్ సురేష్ నాయక్,జిల్లా ప్రచార కార్యదర్శి లాలు నాయక్, తేజావత్ సేవల్ నాయక్,లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు బాలు నాయక్,టేకులపల్లి మండల అధ్యక్షులు భానోత్ కిషన్ నాయక్, సేవాలాల్ సేనజిల్లా కమిటీ సభ్యులు,మండల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలు, కష్ట జీవులు, కార్మికుల పార్టీ సిపిఐ





**త్యాగాలతో నిర్మితమైన సిపిఐకి ఎదురు లేదు**

**కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు ప్రజల్లో మమేకమై సేవలందించాలి**

**ప్రజలకు సేవకుడిగా గుర్తింపు తెచ్చుకున్నా**

**రాజకీయాలని అతీతంగా నియోజకవర్గ అభివృద్ధి జరుగుతుంది**

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని**

**కూనంనేని సమక్షంలో పలు ప్రాంతాల నుంచి 500మంది సిపిఐలో చేరిక**

**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)-** పేద ప్రజలు, కష్టజీవులు, కర్షకులు, కార్మికుల పార్టీ సిపిఐ అని, సుదీర్ఘ పోరాటాలు, త్యాగాలతో నిర్మితమైన ఎర్ర జెండా పార్టీకి ఎదురులేదని, మరో వందేళ్లైనా చెక్కు చెదరకుండా అజేయంగా నిలుస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేనిసాంబశివరావు పునరుద్ఘాటించారు. శుక్రవారం సిపిఐ జిల్లా కార్యాలయం "శేషగిరిభవన్"లో నియోజకవర్గం లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి, సుజాతనగర్, కొత్తగూడెం పట్టణ పరిధిలోని వివిధ గ్రామాలు, బస్తీల నుంచి వివిధ పార్టీల్లో, ప్రజా సంఘాల్లో, సామాజిక సంఘాల్లో క్రియాశీలక పాత్రా పోషించిన సుమారు 500 మంది నాయకులు, కార్యకర్తలు కూనంనేని సమక్షంలో సిపిఐలో చేరారు. వీరికి ఎర్ర కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ సిపిఐది వందేళ్ల చరిత్ర అని మరో వందేళ్లైనా చెక్కు చెదరకుండా ప్రజాక్షేత్రంలో మనగలుగుతామన్నారు. నిరంతరం సమరశీల పోరాటాలు సాగిస్తున్న సిపిఐ ఒక ప్రాంతానికో, ఒక వర్గానికో పరిమితమైన పార్టీ కాదని స్పష్టం చేశారు. ప్రజలకు సేవలందించేందుకు పురుడుపోసుకున్న పార్టీకి ప్రతినిధులుగా పనిచేయడం అదృష్టంగా కార్యకర్తలు భావించాలన్నారు.కొత్తగూడెం నియోజకవర్గంలో సిపిఐకి ఎదురులేదని, ఇది ప్రజలకు అందించిన సేవల ఫలితమేనన్నారు. ప్రజా సమస్యల పరిస్కారంకోసం, పార్టీ పటిష్ఠతకోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని, నియోజకవర్గ అభివృద్దే అంతిమ లక్షంగా శ్రమిస్తున్నారు. వివిధ పార్టీలకు చెందిన, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు చల్లా శకుంతల, చల్లా భాస్కర్, మోహనరావు, ఇమ్రాన్, జమాల్, తేజా, శశి, యాకూబ్ పాషా, జమీల్, బానోత్ పద్మ, వద్లూరి రాజారామ్, రమాదేవి, వీరన్న, సురేష్, భావ్ సింగ్, బోడ శ్రీను, జబ్బర్ సింగ్, కొత్తూరు నారాయణ, కట్ట నాగయ్య, పులిచెర్ల విశ్వనాథం, సడియం వెంకన్న నేతృత్వంలో 500 కుటుంబాలు సిపిఐలో చేరాయి. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు దమ్మాలపాటి శేషయ్య, వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, భూక్యా దస్రు, జి వీరాస్వామి, వంగ వెంకట్, గెద్దాడు నగేష్, జక్కుల రాములు, ధనలక్ష్మి, కౌన్సిలర్లు యూసఫ్, ధర్మరాజు, బోయిన విజయ్ కుమార్, నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 17, 18న గ్రూప్-3 పరీక్షలు

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**




**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)-** ఈ నెల 17,18 తేదీల్లో గ్రూప్-3 పరీక్షలు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు. జిల్లా లో 39 పరీక్షా కేంద్రాలలో 13848 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానున్నారని అన్నారు. ఈ పరీక్షలు రెండు సెషన్ లలో ఉంటాయని 17న పేపర్ -1 ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 వరకు, పేపర్ -2 మధ్యాహ్నం 3:00 గంటల నుండి సాయంత్రం 5:30 వరకు, 18న పేపర్ -3 ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. అభ్యర్థులు ఈ నెల 10వ తేదీ నుంచి కమిషన్ వెబ్ సైట్ డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. టిఎస్పిఎస్సి.జిఓవి.ఇన్ నుంచి హాల్ టికెట్ లను డౌన్ లోడ్ చేసుకోవచ్చు అని సూచించారు. ఏదైనా సాంకేతిక సమస్యలు ఉంటే అభ్యర్థులు టీజీపీఎస్సీ టెక్నికల్ హెల్ప్ డెస్క్ ఫోన్ నెంబర్లు 040-23542185, 2354 2187ను సంప్రదించాలని, ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే హెల్ప్ డెస్క్ఎటిఎస్పిఎస్సి.జిఓవి. ఇన్ కు ఇమెయిల్ చేయవచ్చునని సూచించారు.

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు





**భారీ కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే జారే..**

**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) -** మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భారీ కేకును కట్ చేసి సీఎం రేవంత్ రెడ్డికి ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజును జరుపుకోవటం సంతోషకరమన్నారు. ఈ క్రమంలోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కి బాటలు వేస్తున్న ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డిని ఆదర్శంగా తీసుకోవాలని మండల నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ దిశలోనే మండల నాయకులు పాల్గొని ఒకరికి ఒకరు మిఠాయిలు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్, మాజీ ఎంపీపీ సోయం ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అత్తులూరి వెంకట రామారావు, కొయ్యల అచ్యుతరావు, చిన్న శెట్టి యుగంధర్, కోటగిరి సత్యంబాబు, పగడాల రాంబాబు,కాసాని ప్రసాద్, ఎర్రగొర్ల రాధాకృష్ణ (రాదయ్య ) ఎర్రా వసంతరావు, పర్వతనేని ప్రసాద్,కక్కిరాల రమేష్, ఉద్యమ నాయకుడు ముళ్లపూడి వెంకటేశ్వరరావు,వాసం శ్రీను, కాకా ప్రసాద్,మండల మహిళ అధ్యక్షురాలు యేసుమణి, మండల నాయకురాలు వాసం రాణి, యువ నాయకుడు వాసం వేణు, తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటీయుసిలో చేరిన మిషన్ భగీరథ కార్మికులు





**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)-** సంఘటిత, అసంఘటిత కార్మికుల పక్షాన ఏఐటియుసి చేస్తున్న పోరాటాలకు ఆకర్షితులై ఇల్లందు సెగ్మెంట్ మిషన్ భగీరథ కార్మికులు సుమారు 60 మంది ఏఐటియుసి లో చేరారు. వారిని సిపిఐ రాష్ట్ర సమితి సబ్యులు కె సారయ్య, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి దేవరకొండ శంకర్, బ్రాంచ్ కార్యదర్శి యండి నజీర్ అహ్మద్, పట్టణ కార్యదర్శి బందం నాగయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శి కొరిమి సుందర్లు కండువాలు కప్పి ఆహ్వానించినార. అనంతరం జరిగిన కార్యక్రమంలో నాయకులు నాయకులు కె. సారయ్య మాట్లాడుతూ యూనియన్ లో చెరిన వారందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. మిషన్ భగీరథ కార్మికుల సమస్యలపై ప్రతిపక్ష పోరాటాలకు సిద్ధంగా ఉన్నామని కార్మికుల సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని హామిఇచ్చారు.ఏఐటియుసి నిరంతరం కార్మికుల పక్షం అని 105 సంవత్సరాలుగా అనేక హక్కులు సాదించిందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న మిషన్ భగీరథ కార్మికులు ఏకం కావాలని తమ సమస్యలపై పోరాటం చేస్తున్న ఏఐటియుసి పక్షాణ నిలవాలని వారు పిలుపు ఇచ్చారు. ఈమేరకు యునియన్ లొ చేరిన కార్మికులు వారి సమస్యలను నాయకుల దృష్టికి తీసుకెళ్లారు. వాటిని పరిష్కరించడాని ఎంతటి పోరాటానికైన సిద్ధమని ఆయన అన్నారు. యూనియన్ లో చేరిన వారిలో మామిడి శ్రీనివాస్, అజయ్ రెడ్డి, చింతా అజయ్, ఏట్టి ప్రశాంత్, ఎస్డీ ఖాజా, వేంకన్న, ఎం సురేష్, బి సుమన్, శేఖర్, ఈర్ల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు. ఈకార్యక్రమంలో నెల్లి కొమరయ్య, విజయ్ కుమార్, షెక్ వలి, కొత్తపల్లి సాంబమూర్తి, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు





**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఇల్లందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో ఘనంగా ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని, దేవుడు రేవంత్ రెడ్డి కి ఆయురారోగ్యాలు ప్రసాదించి, తెలంగాణ ను ప్రగతి పథంలో నడివించడానికి అవకాశం కల్పించాలని ఆయన కోరారు. ఎన్నికల సమయంలో ప్రజలకు వాగ్దానం చేసిన 6 గ్యారంటీలలో ఉచిత బస్సు, గృహజ్యోతి పథకం కింద గ్యాస్ సిలిండర్,రైతురుణ మాఫీ, రైతుబీమా, అతి త్వరలో డిజిటల్ కార్డు, ఇందిరమ్మ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు రాబోతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు పులి సైదులు, పట్టణ అధ్యక్షులు దొడ్డ డానియల్, కార్యదర్శి జాఫర్, కార్యదర్శి ఆర్ ఎం కిరణ్, పట్టణ, మండల మహిళా కమిటీలు, కార్యకర్తలు, పట్టణ, మండల నాయకులు పాల్గొన్నారు.

# కొత్వాల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-** తెలంగాణా రాష్ట్ర ప్రజల ఆరాధ్యుడు, ఆశాకిరణం రేవంత్ రెడ్డి అని డిసిఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా పాల్వంచ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. బర్త్ డే కేక్ కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కొత్వాల మాట్లాడుతూ రేవంత్ రెడ్డి కారణజన్ముడని, తెలంగాణా రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న ఘనత ఆయనదేనని అన్నారు. రైతులకు రూ 2 లక్షల రుణమాఫీ, రైతు భరోసా, రైతు భీమా వంటి పథకాలు చేపట్టి రైతు బాంధవుడయ్యారని అన్నారు. రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రము మరింత అభివృద్ధి చెందుతుందని, కాంగ్రెస్ పార్టీ తిరుగులేని శక్తిగా ఎదుగుతుందని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న అధ్యక్షత వహించగా కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# 54 అవతారాలలో.. సీఎం రేవంత్ రెడ్డి

**– దశావతారం కమల్ హాసన్..అంతకు మించి విభిన్న గెటప్స్‌లో సిఎం రేవంత్**

**– జన్మదినోత్సవం స్పెషల్ గా సిఎం పెన్సిల్ ఆర్ట్ చిత్రాలు**





**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
ద్విపాత్ర, త్రి పాత్ర,...దశ అవతారాలు...ఇలా మనకు తెలుసు. కమల్ హాసన్ సినిమాలో చూశాము. హా...ఏం ఉందిలే అనుకుంటే పొరపాటే. 54 అవతారాలు ఏంటబ్బా..? అనేగా..!! అది కూడా మన తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 54 అవతారాలు అంటే...వినడానికి కొంచెం షాకింగ్ అయినప్పటికీ..ఇందులో ఏదో సంథింగ్ స్పెషల్ ఉండే ఉంటుంది కదా..!! అదే మరి. ఆ స్పెషల్ ఏంటో తెలియాలంటే.. ఒక్కసారి ఈ కథనం చదవాల్సిందే మరి.ప్రతి మనిషిలోనూ..ఒక టాలెంట్ ఉంటుంది. అదేనండి ఒక కళ ఉంటుంది. ఆ కళను వెలికి తీస్తే ప్రతి ఒక్కరూ స్పెషల్ . అంతే కాదు...సెలబ్రిటీలు అవుతారు. మరి అలాంటి టాలెంట్ ఖమ్మం జిల్లా సత్తుపల్లి కి చెందిన ఒక యువతి సొంతం చేసుకుంది. ఒకే వ్యక్తి చిత్రాన్ని వేరు వేరు గెటప్ లలో ఉన్నట్లు తెల్లని కాగితం పై పెన్సిల్ ఆర్ట్ వేస్తుంది. పెన్సిల్ ఆర్ట్ తో అద్భుతమైన చిత్రలేఖనం , కళాఖండాలు సృష్టిస్తూ...వేలాది మందిని అబ్బుర పరుస్తుంది. ఆ యువతే G. నిర్మల సాయిశ్రీ.తన తండ్రి ఒక ఫైన్ ఆర్ట్స్ కళాకారుడు. తండ్రి నుంచి అభిరుచి గా తీసుకుని తాను కూడా చిత్రలేఖనం గీయడం ప్రారంభించింది. అల అలా.. తాను కూడా అద్భుతమైన పెన్సిల్ ఆర్టిస్ట్ గా ప్రావీణ్యం సాధించి ఎందరో మహానుభావుల చిత్రాలకు తన పెన్సిల్ ఆర్ట్ తో ప్రాణం పోసింది. ఎవ్వరైనా ఆ చిత్రాలను చూస్తే...జీవం తో ఉన్నాయా..!! అని ఆశ్చర్యానికి లోనవుతారు. అలాంటి యువతి సత్తుపల్లి లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఆధ్వర్యంలో నవంబర్ 08 న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన వేడుకల్లో పెన్సిల్ ఆర్ట్ సాయిశ్రీ చేతుల మీదుగా 03 నెలలు శ్రమించి 54 అవతారాల చిత్రాలను గీసి ప్రాణం పోసింది. సిఎం రేవంత్ పుట్టిన రోజు వేడుకలలో ఆ 54 అవతారాలు ఫోటో ఎగ్జిబిషన్ పెట్టి అభిమానులను, నాయకులను ఆకట్టుకున్నారు.సిఎం రేవంత్ రెడ్డి ఇన్ని గెటప్స్ లో ఎలా ఉంటారా..? అని కూడా ఉత్సాహంతో చూసేందుకు వందలాది మంది అభిమానులు తరలి వచ్చినారు. డిగ్రీ కళాశాల ప్రాంగణంలో సిఎం రేవంత్ రెడ్డి పెన్సిల్ ఆర్ట్ ఎగ్జిబిషన్ లో 54 పెన్సిల్ ఆర్ట్ చిత్రాలను ప్రదర్శించి అభిమానులను ఆకట్టుకోనున్నారు సత్తుపల్లి కి చెందిన యువతి సాయిశ్రీ.

# ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**-3 వేల ఆటో డ్రైవర్లకు 36 లక్షల విలువైన నిత్యావసర సరుకుల కిట్లు పంపిణీ .**

**-ఆకట్టుకున్న సీఎం రేవంత్ రెడ్డి 54 అవతారాల పెన్సిల్ ఫోటో ఎగ్జిబిషన్.**

**-భారీ కేకులు కట్ చేసిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు మట్ట దయానంద్ విజయకుమార్.**





**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు ఏనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్లా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి నారు.పుట్టినరోజు సందర్భంగా పట్టణం లో ని ఎమ్ ఆర్ గార్డెన్ నుండి మెయిన్ రోడ్ మీదుగా స్థానిక జేవిఆర్ డిగ్రీ కాలేజీ ప్రాంగణం వరకు సత్తుపల్లి పట్టణం, మండలం, వేంసూరు మండలం ఆటో డ్రైవర్స్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు తో కలిసి భారీ ర్యాలీ నిర్వహించిజేవియర్ డిగ్రీ కాలేజీ ప్రాంగణంలో వేలాది మంది కాంగ్రెస్ శ్రేణులు తో కలిసి రేవంత్ రెడ్డి పుట్టినరోజు" కేక్ " ను నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ దయానంద విజయకుమార్ కట్ చేసినారు. అనంతరం ఉచిత బస్సు పథకం తో కొంతమేరకు అసంతృప్తి తో ఉన్న ఆటో డ్రైవర్లను ఆదుకునేందుకు రాష్ట్రంలోనే మొట్టమొదటి సారిగా సత్తుపల్లి లో 3 వేల మంది ఆటో డ్రైవర్లకు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా కుటుంబం 36 లక్షల విలువైన నిత్యావసర సరుకుల కిట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు స్టూడెంట్స్ సమక్షంలో జరుపుకోవడం చాలా సంతోషమన్నారు. అదేవిధంగా ఆషా స్వచ్ఛంద సంస్థ తరుపున ఉపాధి లేక ఇబ్బంది పడుతున్న మూడు వేల మంది ఆటో డ్రైవర్లకు 36 లక్షల రూపాయల విలువైన నిత్యావసర సరుకుల కిట్లు పంపిణీ చేసి సిఎం రేవంత్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవడం చాలా అదృష్టం గా భావిస్తున్నామని ఆమె అన్నారు.ఈ వేడుకలలో ప్రత్యేక ఆకర్షణగా స్థానిక జేవియర్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో 54 అవతారాలలో సిఎం రేవంత్ రెడ్డి చిత్ర పటాలను ఫోటో ఎగ్జిబిషన్ గా ఏర్పాటు చేశారు. పెన్సిల్ ఆర్టిస్టు సాయి శ్రీ అనే యువతి గీసిన ఫోటోలను ఎగ్జిబిషన్ గా ఏర్పాటు చేయడంతో విద్యార్దులు,సిఎం రేవంత్ అభిమానులు పెన్సిల్ ఆర్ట్ లను చూసి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్,సత్తుపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి, చల్లగుల్లా నరసింహారావు, గాదె చెన్నారావు ,ఉడత నేనే అప్పారావు ,సత్తుపల్లి పట్టణం కౌన్సిలర్స్,సత్తుపల్లి పట్టణ, మండలం, వేంసూరు మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, ఆటో డ్రైవర్లు ,విద్యార్థులు పాల్గొన్నారు..





# పోక్సో కేసులో 30 ఏళ్ల జైలు, 10 వేలు జరిమానా



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
కేసు విచారణ అధికారిగా మీర్ చౌక్ డివిజన్ ఏసీపీ జి. ప్రసాద్ రావు, (ప్రస్తుతం ఖమ్మం అడిషనల్ డీసీపీ లా & ఆర్డర్)ఖమ్మం సూర్య బ్యూరో న్యూస్2022 సంవత్సరంలో హైదరాబాదు దబీర్‌పురా పోలీస్ స్టేషన్లో నమోదు అయిన బాలికపై లైంగిక దాడి కేసు (పోక్సో)లో సునర్ గల్లి,దబీర్‌పురా, హైదరాబాద్ చెందిన మీర్ గుల్జార్ అలీ, 31సం,, ( క్యాబ్ డ్రైవర్) కు నాంపల్లి, హైదరాబాదు XII అడిషనల్ మెట్రోపాలిటన్ సెషన్స్ గౌ న్యాయమూర్తి శ్రీమతి T.అనిత గారు నిందుతుడికి ముప్పై సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు 10000/– జరిమానా విధిస్తూ..తీర్పు వెల్లడించారు. SCPC% Hî+. 229/2022 %Vide Cr.No. 75/2022, U/s 376 (2)(n), 376AB, 354(C), 506 IPC & Sec. R/w 5 (m)(l) POCSO చట్టం 2012. దబీర్‌పురా పోలీస్ స్టేషన్ నమోదు అయిన కేసులో విచారణ అధికారిగా మీర్ చౌక్ డివిజన్(సౌత్ జోన్, హైదరాబాదు) ఏసీపీ జి. ప్రసాద్ రావు, (ప్రస్తుతం ఖమ్మం అడిషనల్ డీసీపీ లా&ఆర్డర్) కీలకమైన భాధ్యతలు నిర్వహించి ఆదారాలు సేకరించి నిందుతుడుకి శిక్ష పడటంలో కీలకంగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఖమ్మం అడిషనల్ డీసీపీ లా&ఆర్డర్) నాంపల్లి కోర్టు కు చెందిన అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ.ఎ.రామ్ రెడ్డి,లీగల్ సపోర్ట్ ఆఫీసర్. శ్రీమతి టి. కల్పన,CDOలు హెడ్ కానిస్టేబుల్ సిహెచ్ భీమ్ రావు, ప్రాసెస్ డ్యూటీ కానిస్టేబుల్ వి.శ్రీకాంత్ ను పోలీస్ అధికారులు అభినందించారు.

## బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీ లోకి చేరికలు... .



**చింతకాని సూర్య మెజర్ న్యూస్:–**
మండల పరిధిలోని పందిళ్ళ పల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు అలవాల జనార్దన్ ఆధ్వర్యంలో సుమారు 30 కుటుంబాలకు చెందిన వారు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమక్షంలో శుక్రవారం రోజు కాంగ్రెస్ పార్టీలో చేరారు. గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులను మున్నేటినది ఒడ్డున నిర్మించిన శ్రీ గంగా గౌరీ సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయానికి బీటీ రోడ్డును మంజూరు చేసినందుకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ధన్యవాదాలు తెలియజేశారు. కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న వారిలో అలవాల జనార్ధన్ తో మందటి వెంకటేశ్వర్లు రేకం వెంకటేశ్వర్లు గుండా సత్యనారాయణ పునాటి శ్రీనివాసరావు చల్లా వెంకటేశ్వర్లు లింగం రంగారావు మండే బాబురావు అల్లం అశోక్ రేఖం హరిశ్ లతో పాటు మరో 30 కుటుంబాల వారికి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఇనుకుల్ల నాగసూరారెడ్డి చల్లా భద్రారెడ్డి ఆనం ప్రభాకర్ రెడ్డి లింగం రాంబాబు మేకల తిరుపతి ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మట్ట



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
స్థానిక వెంగళరావు నగర్ రోడ్ నెంబర్–05 లో తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో సామాజిక,ఆర్థిక,ఉపాధి రాజకీయ మరియు కుల సర్వే, సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమంలో సత్తుపల్లి నియోజవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పాల్గొని అధికారులతో కాలని ప్రజల యొక్క వారి వారి వివరాల సేకరణ చేయించినారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజలా రాణి, వార్డు కౌన్సిలర్లు, పట్టణ,మండల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం.....

**-రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు..., -చింతకాని మండలంలో సి.ఆర్.ఆర్. నిధులు 22 కోట్ల 10 లక్షలతో చేపట్టిన పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు.....**







**చింతకాని సూర్య మేజర్ న్యూస్:-**
తెలంగాణ రాష్ట్రం లోని అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకెళ్తున్నట్లు రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు చింతకాని మండలంలో పర్యటించి సి.ఆర్.ఆర్. నిధులు సుమారు 22 కోట్ల 10 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదాం, ఆఫీస్, స్టోర్ రూం భవనాన్ని తొలుత ప్రారంభోత్సవం చేశారు. చింతకాని మండలం నాగిలిగొండ నుండి కొండవనమాల వరకు 4 కోట్ల 50 లక్షలతో చేపట్టిన బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, నాగిలిగొండ నుండి గొల్లెనపాడు వరకు 7 కోట్ల 10 లక్షలతో చేపట్టిన బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదాం, ఆఫీస్, స్టోర్ రూం భవనాన్ని ప్రారంభోత్సవం చేసారు. అలాగే జగన్నాధపురం లో వేంకటేశ్వర స్వామి దేవాలయం నుండి రేపల్లేవాడ వరకు ఒక కోటి రూపాయలతో చేపట్టిన బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, ఆర్ అండ్ బి రోడ్డు నుండి జగన్నాధపురం వరకు ఒక కోటి రూపాయలతో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులకు, పందిళ్లపల్లిలో పందిళ్లపల్లి నుండి మత్కే పల్లి వరకు మున్నేటి నది ఒడ్డున గల శివాలయం వరకు 8 కోట్ల 50 లక్షలతో చేపట్టిన బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం గంగా గౌరీ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ ఛైర్మన్ వత్సవాయి మంగారావు ఆధ్వర్యంలో ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు లింగం రాంబాబు నివాసంలో ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, అభివృద్ధి, సంక్షేమమే ప్రజా ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తూ ముందుకు వెళ్తున్నామని, ప్రజల సౌకర్యార్థం రహదారుల నిర్మాణం చేపట్టడం జరిగిందని అన్నారు. రాష్ట్రంలోని ప్రజల కోసం ప్రజా ప్రభుత్వంలో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని, చాలా రోజుల తర్వాత పేద విద్యార్థుల గురించి ఆలోచించి కాస్మోటిక్, మెస్ చార్జీలను పెంచడం జరిగిందని అన్నారు. ప్రతి నిమిషం చాలా విలువైందని, ఒక నిమిషం కూడా వృధా చేయకుండా ఉరుకులు, పరుగులతో ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్నామని అన్నారు.......

**చిన్నారి లాత్రికకు అన్నప్రాసన చేసిన డిప్యూటీ సీఎం భట్టి**
చింతకాని మండలం జగన్నాధపురం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం సన్నిధిలో కామేపల్లి మండలం అడవిమద్దులపల్లి గ్రామానికి చెందిన మల్లెబోయిన ఉపేందర్- పద్మ దంపతుల కుమార్తె లాత్వికకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నప్రాసన చేశారు. జగన్నాధపురం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం సమీపంలో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేయడానికి విచ్చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను ఉపేందర్- పద్మ దంపతులు కలిసి తన కుమార్తెకు అన్నప్రాసన చేయాలని అభ్యర్థించగా వారి కోరికను మన్నించి చిన్నారి లాత్వికకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నప్రాసన చేశారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేతుల మీదుగా అన్నప్రాసన పొందిన చిన్నారి లాత్విక అదృష్టవంతురాలని ఆలయ పండితులు పేర్కొనగా, తమ జీవితంలో ఈ రోజు మర్చిపోలేనిదని ఆ చిన్నారి తల్లిదండ్రులు వాపోయారు. దీనికి ముందు స్వయంభు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించారు. పూర్ణకుంభ ఛంతో పండితులు స్వాగతం పలికి స్వామివారి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు చేసి వేద ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, కల్లూరు ఆర్డీఓ.ఎల్. రాజేందర్ గౌడ్, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు మండల అధ్యక్షులు అంబటి వెంకటేశ్వర్లు కిలారి మనోహర్ కూరపాటి కిషోర్ మడుపల్లి ఇనుకుల్లా నాగ సుదారెడ్డి భాస్కర్ కొప్పుల గోవిందరావు కన్నెబోయిన గోపి బందేల నాగార్జున సట్టు వెంకటేశ్వర్లు ఓర్సు వీరభద్రం వంగూరి రమేష్ పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్, ఆర్ డబ్ల్యు.ఎస్. అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్య, వైద్యానికి ప్రభుత్వం పెద్దపీట...

**-రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి**





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తూ, అన్ని రకాల మౌళిక వసతుల కల్పనతో పాటు ప్రజలకు మెరుగైన సేవాలందించడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రి, నేలకొండపల్లి మండలం ఆనంతనగర్ లోని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాలను ఆకస్మిక తనిఖీ చేసి, విద్యార్థినులతో మధ్యాహ్న భోజనం చేశారు. గురుకుల పాఠశాల/కళాశాలలో ఇంటర్ తరగతులను మంత్రి పరిశీలించారు. విద్యార్థినులతో సౌకర్యాలు ఎలా ఉన్నాయి, భోజనం ఎలా ఉంది, వసతి, త్రాగునీరు, బోధన ఉపాధ్యాయులు సరిపోను ఉన్నది, తదితరాలు ఎలా ఉన్నాయి అడిగి తెలుసుకున్నారు. సౌకర్యాలు, భోజనం బాగున్నట్లు, మంత్రి ట్రస్ట్ ద్వారా ఆర్వో ప్లాంట్ ఏర్పాటుచేసి, శుద్ధమైన త్రాగునీరు అందిస్తున్నారని విద్యార్థినులు తెలిపి, మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి పాఠశాల/కళాశాల కలియతిరిగి, ఇంకనూ చేపట్టాల్సిన పనుల గురించి అడిగి తెలుసుకు న్నారు. డైనింగ్ హాల్ వద్దకు వెళ్లి, అన్నం, కూరలు పరిశీలించారు. ప్రభుత్వం డైట్ చార్జీలు పెంచి, విద్యార్థులకు నాణ్యమైన భోజనము అందేట్లు చర్యలు తీసుకుందని మంత్రి తెలిపారు. విద్యార్థులు కడుపు నిండా భోజనం చేసేలా చర్యలు చేపట్టిందన్నారు. భోజనం మెనూ ప్రకారం నాణ్యత తో అందించాలని మంత్రి అన్నారు. విద్యార్థినులతో మమేకమై, వారితో ముచ్చటిస్తూ, మంత్రి విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. క్రీడల కొరకు మైదానం చదును చేసి చర్యలు చేపట్టాలన్నారు. ప్రహారి గోడ ఎత్తు పెంచుటకు, బోర్ వేయుటకు చర్యలు తీసుకోనున్నట్లు మంత్రి అన్నారు. ఇంకనూ కావాల్సిన ఏ సౌకర్యాలయిన దృష్టికి తెస్తే, వెంటనే చర్యలు తీసుకుంటానని మంత్రి అన్నారు. చదువు సమాజంలో ఉన్నత స్థానం కల్పిస్తుందని, ఉన్నత లక్ష్యం పెట్టుకొని, లక్ష్య సాధనకు కృషి చేయాలన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న వసతి, సౌకర్యాలు సద్వినియోగం చేసుకొని, చదువుపై దృష్టి పెట్టి ఉన్నతంగా ఎదగాలని మంత్రి ఉద్బోధించారు. ఈ సందర్భంగా మంత్రి వెంట ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

# నవంబర్ 14 నుంచి నేను నా మధిర క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం ప్రారంభించాలి





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
భారతదేశ తొలి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ పుట్టిన రోజు సందర్భంగా ఈ నెల 14న నేను నా మధిర క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని ప్రారంభించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మధిరలోని తన క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి మధిర మున్సిపల్ కార్యకలాపాలపై అధికారులతో సమీక్షించారు. మధిర మున్సిపాలిటీ పరిధిలోని పారిశుధ్య నిర్వహణ, అభివృద్ధి పనులు, రూపొందించిన ప్రణాళికలు, తదితర అంశాలను మున్సిపల్ కమీషనర్ ఉప ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, మధిర మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ నిర్వహణ గణనీయంగా పెరిగేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, ప్రజలను భాగస్వామ్యం చేస్తూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకునేందుకు నేను నా మధిర క్లీన్ అండ్ గ్రీన్ అనే కార్యక్రమాన్ని వినూత్నంగా చేపట్టాలని, దేశ తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమం ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు తడి, పొడి చెత్త వేర్వేరు చేసి పారిశుద్ధ్య సిబ్బందికి అందించేలా అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని, పట్టణ పరిధిలోని ప్రతి ఇంటికి తడి, పొడి చెత్త వేర్వేరుగా అందించేందుకు రెండు చెత్త బుట్టలను పంపిణీ చేయుటకు చర్యలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రతిరోజు ప్రతి ఇంటికి వెళ్లి చెత్త సేకరణ చేసి డంపింగ్ యార్డ్ కు తరలించాలని, మధిర పట్టణాన్ని క్లీన్ అండ్ గ్రీన్ గా ఉంచేందుకు అవసరమైన స్వీపింగ్ మిషన్ లు కొనుగోలు చేయాలని, పట్టణంతో పాటు మధిర అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని మండల కేంద్రాల్లో పిచ్చి మొక్కల తొలగింపుకు ట్రీ కట్టర్, గ్రాస్ కట్టర్స్ కొనుగోలు చేయాలని ఉపముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేశారు. మధిర పట్టణంలో ఉన్న పబ్లిక్ టాయిలెట్స్ పరిశుభ్రంగా ఉంచడంతో పాటు అక్కడ పచ్చదనం ఉండేలా ఏర్పాట్లు చేయాలని, పట్టణంలోని ఖాళీ స్థలాలలో చెత్తాచెదారం లేకుండా సంబంధిత యజమానులకు అవగాహన కల్పించాలని సూచించారు. మధిర మున్సిపల్ పరిధిలో పారిశుధ్య వాహనాల కదలికలు తెలుసుకునేందుకు వీలుగా జిపిఆర్ఎస్ ట్రాకింగ్ ను కలెక్టర్ మొబైల్ కు కనెక్ట్ చేయాలని మున్సిపల్ కమిషనర్ కు ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు. పట్టణానికి వచ్చే ప్రతి చోట పచ్చదనం ఉట్టిపడేలా పార్కులు ఏర్పాటు చేయాలని అన్నారు. పాత డంపింగ్ యార్డ్ కు వెళ్లే ఇంటర్నల్ రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలని అన్నారు. మధిర మున్సిపాలిటీకి అధునాతన కార్యాలయ భవన నిర్మాణం ఉండేలా ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. మధిర మున్సిపల్ రోడ్డు హద్దులు దాటి నిర్మాణాలు జరిగితే మున్సిపల్ కమీషనర్ బాధ్యత వహించాల్సి ఉంటుందని, మున్సిపల్ పరిధిలోని అన్ని కాలనీలలో వీధి దీపాలు వెలిగే విధంగా నిత్యం పర్యవేక్షణ చేయాలని, వరద ముంపు ప్రాంతాల్లో రోడ్ల పునరుద్ధరణ పనులు పూర్తి చేయాలని ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, మధిర పట్టణంలో చెత్త అధికంగా ఉండే వల్నర బుల్ ప్రదేశాలను గుర్తించి వాటిని శుభ్రం చేయాలని అధికారులకు సూచించారు. పారిశుధ్య సిబ్బంది క్షేత్ర స్థాయిలో వంద శాతం రెగ్యులర్ గా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, హాజరు పక్కాగా పర్యవేక్షించాలని, ప్రతి ఒక్కరికి బాధ్యతలు అప్పగించాలని అన్నారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి నీటిపారుదల శాఖ ఇరిగేషన్ డీఈ నాగబ్రహ్మయ్య, సంబంధిత అధికారులతో సమీక్షించి, మహాదేవపూర్ ఎత్తిపోతల పథకం పనులు జూన్ నాటికి పూర్తి చేయాలని, జాలిమడి ఎడమ, కుడి కాలువ పరిశీలన చేసి మరమ్మత్తులు ఏవైనా ఉంటే వాటి ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సంపత్ కుమార్, ఇరిగేషన్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, మధిర, ఎర్రుపాలెం, ముదిగొండ తహశీల్దార్లు రాంబాబు, ఉషా శారద, సునీత ఎలిజబెత్, ఆర్ అండ్ బి అధికారులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సబ్ కమిటీలు చురుకుగా పనిచేయాలి

## -మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి



**ఖమ్మం, (సూర్య బ్యూరో):**
తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం గొడుగు కింద కొనసాగే జర్నలిస్టుల ఆరోగ్య, ఇళ్ల స్థలాల, మహిళా సంక్షేమ, దాడుల వ్యతిరేక, సోషల్ అండ్ డిజిటల్ మీడియా, గ్రామీణ విలేకరుల సంక్షేమ, భావ స్వేచ్ఛ మేగజైన్ సబ్ కమిటీలు అంకితభావంతో చురుకుగా పనిచేయాలని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ , ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయు) జాతీయ అధ్యక్షులు, టీయూడబ్ల్యూజే సలహాదారు కె.శ్రీనివాస్ రెడ్డి సూచించారు. శుక్రవారం నాడు బషీర్ బాగ్ లోని టీయూడబ్ల్యూజే కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ అధ్యక్షతన జరిగిన సబ్ కమిటీ బాధ్యుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆయా కమిటీలు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తూ, యూనియన్ పట్ల జర్నలిస్టుల్లో విశ్వాసాన్ని పెంపొందించేందుకు కృషి చేయాలని శ్రీనివాస్ రెడ్డి సూచించారు. గత ఐదేళ్లుగా ఆరోగ్య కమిటీ సంతృప్తికరమైన సేవలందిస్తుందని ఆయన కితాబు ఇచ్చారు. జర్నలిస్టులకు ఆరోగ్య పథకం రూపకల్పనకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని, ఆ పథకం ప్రవేశపెట్టేంత వరకు నిమ్స్ ఆసుపత్రిలో జర్నలిస్టులు ఆరోగ్య సేవలు పొందాలని ఆయన తెలిపారు. అలాగే ఏ సొసైటీల్లో లేకుండా, ఇళ్ల స్థలాలకు నోచుకోని జర్నలిస్టుల సమగ్ర సమాచారాన్ని సేకరించేందుకు హౌసింగ్ కమిటీ కృషి చేయాలన్నారు. మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు జర్నలిస్టులకు ఇంటి స్థలాలను అందించే విషయంలో ప్రభుత్వం సానుకూలంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు దాడుల వ్యతిక కమిటీ అప్రమత్తంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. వృత్తిలో మహిళలు అనుభవిస్తున్న ప్రత్యేక సమస్యలను వెలికి తీసేందుకు మహిళా కమిటీ కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. రాంనారాయణ, ఐజేయు కార్యదర్శి వై.నరేందర్ రెడ్డి, ఆరోగ్య కమిటీ సలహాదారు డాక్టర్ ధనుంజేయ, కన్వీనర్ ఏ.రాజేష్, హౌసింగ్ కమిటీ కన్వీనర్ వి.వి.రమణ, మహిళా కమిటీ కన్వీనర్ పి.స్వరూప, గ్రామీణ విలేకరుల కమిటీ కన్వీనర్ గుడిపల్లి శ్రీనివాస్ లతో పాటు ఆయా కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

# మాత శిశు ఆరోగ్య కేంద్రం వద్ద

## -ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

## -అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన కార్పొరేటర్ కమర్తపు మురళి





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
జిల్లా ప్రభుత్వ గవర్నమెంట్ హాస్పిటల్ మాత శిశు ఆరోగ్య కేంద్రం నందు తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా 24వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా 24వ డివిజన్ కార్పొరేటర్ కమర్తపు మురళి పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ నాయకులు గంగిశెట్టి శ్రీనివాస్ , రేఖా లక్ష్మణ్ , ఎస్.కె గౌస్ , సూరపనేని సురేష్ , నాగాటి చంద్రం , వరద వెంకన్న , సూరపనేని రవి తదితరులు పాల్గొన్నారు .

# 50 వ డివిజన్ కార్పొరేటర్ రాపర్తి శరత్ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
జీవన సంధ్య వయోవృద్ధుల ఆశ్రమ నిలయంలో శుక్రవారం నాడు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఈరోజు 50 వ డివిజన్ కార్పొరేటర్ రాపర్తి శరత్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు కుమారుడు యువ నాయకులు తుమ్మల యుగంధర్, పాల్గొని జీవన సంధ్య వృద్ధాశ్రమంలో వృద్ధుల చేత కేక్ కట్ చేయించి లివారికి దుప్పట్లు, పండ్లు బ్రెడ్ మరియు మధ్యాహ్న భోజనాన్ని కూడా ఏర్పాటు చేయడం జరిగింది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నిండు నూరేళ్లు జీవించాలని ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆ దేవుని ప్రార్థిస్తున్నానని ఆయనలి అన్నారు పేద ప్రజలకు మరెన్నో కొత్త కొత్త పథకాలు తీసుకువచ్చి పేద ప్రజలను ఆదుకోవాలని ఈ సందర్భంగా వారు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో 50వ డివిజన్ యూత్ కాంగ్రెస్ నాయకులు రఘు ,నాని ,ఇసాక్ ,రూపక్ ,పవన్ ఖమ్మం పట్టణ బీసీ సెల్ నాయకులు వేల్పుల రామకృష్ణ కొట్టే చార్లిస్ పెరుమళ్ళ నరేష్ తదితరులు పాల్గొన్నారు

# పోలీస్‌లు అప్రమత్తంగా ఉండండి

## -పోలీస్ స్టేషన్లను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు





**పినపాక, సూర్య మేజర్ న్యూస్)-**
మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లోని పోలీస్ స్టేషన్లలో పనిచేసే పోలీస్ అధికారులు,సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ వారి కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచించారు. శుక్రవారం ఏడూళ్ల బయ్యారం, కరకగూడెం పోలీస్ స్టేషన్లను ఎస్పీ రోహిత్ రాజు సందర్శించారు. అక్కడ విధులలో ఉన్న పోలీస్ అధికారులు,సిబ్బందికి పలు సూచనలు చేశారు. వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా విధులు నిర్వర్తించాలని తెలిపారు. ముందుగా పోలీస్ స్టేషన్లో పనిచేసే సిబ్బందికి పోలీస్ శాఖ తరపున కేటాయించిన ప్రభుత్వ సావాగ్రిని పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్లలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. విధులపరంగా, వ్యక్తిగతంగా ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని పోలీస్ అధికారులకు, సిబ్బందికి సూచించారు. వర్టికల్స్ వారీగా ఎవరికి కేటాయించిన విధులను వారు సమర్థవంతంగా నిర్వర్తించాలని, ఏజెన్సీ ప్రాంతంలో నివసించే ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని కోరారు. కమ్యూనిటీ పోలీసింగ్లో భాగంగా ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే యువత అందరికి చదువుతోపాటు క్రీడలలో కూడా రాణించే విధంగా పలు పలు కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సూచించారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాల్లోని ప్రజల సమస్యలు తెలుసుకుని సంబంధిత అధికారులతో మాట్లాడి ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏడుళ్ల బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు, కరకగూడెం ఎస్సై రాజేందర్, ఏడూళ్ల బయ్యారం ఎస్సై రాజ్ కుమార్, టిఎస్ఎస్పి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఏకలవ్య పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే జారె..

## -ఉపాధ్యాయుల పనితీరుపై ఆగ్రహం..





**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ ) -** మండలపరిధిలోని అంకంపాలెం గ్రామంలోని ఏకలవ్య పాఠశాలను అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉన్న తరగతి గదులను పరిశీలించి పాఠశాల అపరిశుభ్రత పై ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పనితీరు మార్చుకోకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ క్రమంలోనే ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మిస్ చార్జీలు పెంచినప్పటికీ విద్యార్థులకు పాత మేనను అనుసరిస్తున్నారనే విషయం తెలుసుకొని తీవ్ర ఆగ్రహానికి లోనయ్యారు. ఈ దిశలోనే విద్యార్థులకు అందించే ఆహారాన్ని స్వయంగా ఆయన పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు.రికార్డులను పరిశీలించారు. వెంటనే కొత్త మెనూ నిబంధనలు పాటించి విద్యార్థులకు సరైన పౌష్టిక ఆహారాన్ని అందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠాలను బోధించాలని లేనియెడల ఉపాధ్యాయులపై చర్యలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జారే తో పాటు జిల్లా దిశ కమిటీ సభ్యురాలు సొంగా యేసుమణి, కాకా రమేష్, తదితరులు ఉన్నారు.

# త్వరలో క్రీడా సంఘాల ప్రతినిధులతో సమావేశం

## -ఎమ్మెల్యే కూనంనేని



**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)-**
క్రీడాకారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని హాకీ అసోసియేషన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా వైస్ ప్రెసిడెంట్ లగడపాటి రమేష్ చంద్ కొత్తగూడెం శాసనసభ్యులు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని అన్ని క్రీడా సంఘాల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు.ఎమ్మెల్యేను కలిసిన వారిలో క్రీడా సంఘాల ప్రతినిధులు ఇమామ్, అబ్దుల్ నబీ మహమ్మద్ ఉన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చులకన చేసి మాట్లాడితే సహించం

### అబద్దాలు చెప్పడం కాంగ్రెస్ కు అలవాటు లేదు

### ఇసుక అక్రమ రవాణా.. రేగా కాంతారావును ఓడించింది

### విలేకరుల సమావేశంలో పులి సైదులు, దొడ్డదానియల్



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)-** అబద్దాలు చెప్పడం కాంగ్రెస్ పార్టీకి అలవాటు లేదని, ఇసుక అక్రమ రవాణా చేయడం మూలంగానే రేగా కాంతారావు ఓటమి పాలయ్యారని మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పులి సైదులు, దొడ్డ డానియల్, స్పష్టం చేశారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిందని బిఆర్ఎస్ నేతలు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడం వల్లనే ప్రజలే కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు దాదాపుగా పూర్తి చేయడం జరిగిందని, మిగిలినవి సైతం త్వరలోనే పూర్తి అవుతాయని తెలిపారు. అదేవిదంగా రాష్ట్రంలో సియం కుర్చీ ఖాళీ అవుతుందని మాట్లాడడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత రెండు పర్యాయాలు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వంలో భూకబ్జాలు, ప్రాజెక్టుల పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన విషయాలపై కాంగ్రెస్ ప్రభుత్వం లోతుగా విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన, ప్రజల నుంచి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే ఉనికి కోసమే బిఆర్ఎస్ శ్రేణులు ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. పేదలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని, 10 ఏళ్లలో బిఆర్ఎస్ చేయలేని పనులను, కేవలం 11 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపెట్టిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వంపై చులకనగా మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. గత రెండు పర్యాయాలు ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ పార్టీలో గెలిచిన వారిని ప్రలోభాలకు గురిచేసి బిఆర్ఎస్ చేర్చుకోవడం జరిగిందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం మంచి పాలనను అందిస్తే రేగా కాంతారావు, హరిప్రియ నాయక్ లు ఎందుకు ఓడిపోతారని ప్రశ్నించారు. ఇసుక దందాలే రేగా ఓటమికి ప్రధాన కారణమని, అక్రమ దందా, భూ దందా, నాయకులను భయబ్రాంతులకు గురి చేసి అక్రమ కేసులు పెట్టించడం వల్లనే హరిప్రియ నాయక్ ఓటమి చెందారని ఆరోపించారు. రాజకీయ పబ్బం గడుపుకోవడానికే కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 11 నెలలు గడుస్తున్నప్పటికీ బిఆర్ఎస్ మాదిరిగా అక్రమ కేసులు, కక్ష సాధింపు ధోరణిలకు పాల్పడడం లేదని తెలిపారు. ఇల్లందు నియోజకవర్గ అభివృద్ధి, ఉపాధి కల్పనే లక్ష్యంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య నిరంతరం కృషి చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో నాయకులు అరేం కిరణ్, జాఫర్, ఎట్టి హరి కృష్ణ, సుదర్శన్ కోరి, పర్రె శ్రీనివాస్, భూక్య శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే కేసులు పెడతారా?






### ముగ్గురు మంత్రులు భద్రాద్రి జిల్లాకు అన్యాయం చేసారు

### హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్

### జిల్లాకు సీతారామ ప్రాజెక్టు నీళ్లు ఇవ్వాలి లేకుంటే రైతుల పక్షాన పోరాటం

### స్థానిక సంస్థల ఎన్నికలకు సమయత్తమౌతున్న బిఆర్ఎస్

### బిఆర్ఎస్ పార్టీ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు

**జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్) -** ముగ్గురు మంత్రులు కలసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు తీవ్ర అన్యాయం చేశారని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మాజీ ఎంపీటీసీ సాయిల నాగేశ్వరరావు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రేగా కాంతారావు మాట్లాడుతూ భద్రాద్రి జిల్లాలో ప్రారంభమైన సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నీళ్లు ఈ జిల్లా రైతాంగ భూములకు ఇవ్వకుండా రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి,తుమ్మల నాగేశ్వరరావు, భట్టి విక్రమార్క ఖమ్మం జిల్లా ప్రాంత భూములకు తరలించుకుపోతున్నారన్నారు. ప్రాజెక్టు కాలువ నిర్మాణానికి భూములు కోల్పోయిన భద్రాద్రి జిల్లా రైతాంగ భూములకు సీతారామ ప్రాజెక్టు నీళ్లను పారించకుండా తీవ్ర అన్యాయానికి గురి చేయ్యాలని చూస్తున్నారని, ఇదే జరిగితే రైతుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ తీవ్రస్థాయిలో పోరాటం చేస్తుందన్నారు.అమలు సాధ్యం కానీ హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నేటి వరకు పూర్తిస్థాయిలో రైతు రుణమాఫీని చేయలేదన్నారు.ఎలాంటి షరతులు లేకుండా రైతుకు రూ 2 లక్షల రుణమాఫీని చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి పది నెలలు గడుస్తున్నా రైతు భరోసా రూ 10 వేలు ఇవ్వలేదని, రైతు కూలీలకు,కౌలు రైతులకు రూ 12 వేల చొప్పున ఇస్తామని మోసం చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టడానికి మోసపూరిత ప్రకటనలు చేస్తుందన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక అనేక అవస్థలు పడుతున్నారని, ప్రభుత్వం వెంటనే వడ్ల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని వరి పంటకు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు నిధులు ఇవ్వడం లేదని, నిధుల కొరతతో గ్రామాల్లో పారిశుధ్యం,పచ్చదనం మూలాన పడిందన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించిన బిఆర్ఎస్ పార్టీ నేతలపై కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారని, పోలీస్ కేసులు,జైలు జీవితాలు బిఆర్ఎస్ పార్టీకి కొత్తేమీ కాదని తమది ఉద్యమ పార్టీ అని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ పార్టీ కాలం వెళ్లదీస్తుందని,కాంగ్రెస్ పార్టీ కుట్రను ప్రజలు గ్రహించారని,స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తీవ్ర పరాభవం తప్పదని హెచ్చరించారు.రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని, ప్రజాగ్రహాన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లో నేతలు చవి చూడవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి లకావత్ గిరిబాబు, మండల టిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు చావా వెంకట రామారావు, మాజీ ఎంపీటీసీ స్థాయిల నాగేశ్వరరావు, సొసైటీ డైరెక్టర్ చాపలమడుగు రామ్మూర్తి, మాజీ వైస్ ప్రెసిడెంట్ తాలూరి రామారావు, మద్దినేని చౌదరి,మోదుగు నరసింహారావు, మాజీ సర్పంచ్ బొజ్జ నాయక్, పురస్తపురపు రామకృష్ణ, తాలూరి వెంకటేశ్వర్లు, బుడిపుడి ప్రభాకర్, పోతురాజు రామారావు, సురేష్, యాస నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

# నాన్‌టీచింగ్ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి






**అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)-** రాష్ట్రంలోని ఆల్ యూనివర్సిటీలలో పనిచేస్తున్న టైమ్ స్కేల్, డైలీ వేజ్, ఎన్ఎంఆర్ కాంటింజెంట్, కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ తదితర నాన్ టీచింగ్ సిబ్బంది సమస్యలుప రిష్కరించాలని యూనివర్సిటీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం పద్మశ్రీ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక వ్యవసాయ కళాశాలలో అమీర్ అధ్యక్షతన తెలంగాణ యూనివర్సిటీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ విస్తృత సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పద్మశ్రీ మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో నిర్వహణలో కీలకపాత్ర పోషించే నాన్ టీచింగ్ సిబ్బంది కృషి చాలా కీలకమని కానీ వీరి సమస్యలు పరిష్కరించడంలో పాలకులు నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తున్నారని అన్నారు. కనీస వేతనాలు అందించడంలో తీవ్రమైన వ్యత్యాసాలు ఉన్నాయని అన్నారు. పని భారం తీవ్రంగా నాన్ టీచింగ్ సిబ్బందిపై ఉందని అన్నారు. కనీసం రూ.26 వేలు ఇవ్వాలని సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, జీవో 16 ప్రకారం యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న పోస్టులను యూనివర్సిటీలో పనిచేస్తున్న టైం స్కేల్ కాంట్రాక్ట్ ఉద్యోగులతో భర్తీ చేయాలని, కాంట్రాక్ట్ మారితే సిబ్బందిని తొలగించే అన్‌ఫేర్ లేబర్ ప్రాక్టీస్ మానుకోవాలని, ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యాలు కల్పించాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని మహిళా ఉద్యోగులకు 6 నెలల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు బ్రహ్మాచారి, ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ యూనివర్సిటీ నాయకులు సాలార్, రమేష్, రమణ, తిరుపతిరెడ్డి, షాకీర్, ఆశ, అనిత తదితరులు పాల్గొన్నారు.

# మొద్దులగూడెంలో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) -** మండల పరిధిలోని నాయుడుపేట గ్రామ ఎన్టీఆర్ రింగ్ సెంటర్లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు దొడ్డ భాస్కరరావు, ఉద్యమ నేత ముళ్ళపూడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భారీ కేకును కట్ చేసి సీఎం రేవంత్ రెడ్డికి ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం కాంగ్రెస్ మండల నాయకుడు స్నేహారత్న అవార్డు గ్రహీత ముళ్ళపూడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం నిత్యం తపిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను గ్రామ గ్రామాన జరుపుకోవడం సంతోషదాయకమన్నారు.ఈ క్రమంలోనే రానున్న రోజులలో ప్రజా సంక్షేమ కార్యక్రమాలు ప్రజల ఇంటిముందు నిలువనున్నాయన్నారు. రాష్ట్ర ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్న మహా నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమం లో కర్లపూడి బాలు, నిమ్మగడ్డ త్రినాద్, మోరంపూడి వెంకటేశ్వరరావు,చల్లగండ్ల చిన్నకేశవరావు, దొడ్డా సత్యనారాయణ, బాల రామారావు, వాడపల్లి రామారావు, గడప రాము దొండపాటి రామారావు,తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి దేవాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ..



**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్) -** మండల కేంద్రంలోని మందలపల్లి ప్రధాన రహదారిలో ఉన్న అయ్యప్ప స్వామి ఆలయాన్ని స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉన్న వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ క్రమంలోనే ఆలయ అర్చకులు దీవెనలు అందించారు. అనంతరం ఆలయంలో జరుగుతున్న సత్యనారాయణ స్వామి సామూహిక వ్రతాలలో పాల్గొన్న భక్తులతో కాసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు చిన్నశెట్టి యుగంధర్, పగడాల రాంబాబు,కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు చామర్తి గోపి శాస్త్రి, ఉద్యమ నాయకుడు సేవ రత్న అవార్డు గ్రహీత ముళ్లపూడి వెంకటేశ్వరరావు, జెట్టి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కోరం సురేందర్, మండల అధ్యక్షుడు దేవా నాయక్, నాయకులు రసమళ్ళ నరసయ్య, బండ్ల రజిని, కోరం ఉమా, బానోత్ శంకర్, లక్కినేని శ్యామ్, ఇస్లావత్ రెడ్యానాయక్, అజ్మీరా శివ, భూక్యా శివాలాల్, లక్కినేని మురళి, భూక్యా చందర్ సింగ్, మండల నాయకులు మూడ్ సంజయ్, బోడ సరిత, మోకాళ్ళ పోషలు, ఎనగంటి అర్జున్ రావు,రఫియా బేగం, భూక్యా ఈశ్వర్, ధర్మ, కోరం హనమంత ,రాజు తదితరులు పాల్గొన్నారు.

**కోయగూడెం ఓసీలో..**

కోయగూడెం ఓసీలో ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఐఎన్టీయూసీ నాయకులు భూక్య నాగేశ్వరరావు, పిట్ సెక్రటరీ అశోక్ కుమార్, కార్మికులు పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో ప్రజా పోరాటాలను ఉద్ధృతం చేయండి



గుండాల, సూర్య (మేజర్ న్యూస్)– అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను ఉధృతం చేయాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంథా మండల కార్యదర్శి కొమరం శాంతయ్య, గొగ్గల వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని కాచినపల్లి అమరవీరుల స్థూపం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, పేద ప్రజల సమస్యల కోసం పోరాడుతూ అమరులైన కాచనపల్లి అమరవీరులతోపాటు ఎల్లన్న, బాటన్న, దొరన్న, పగడాల వెంకన్న, రాయల చంద్రశేఖర్, రవన్న, డీవీకే,నీలం రామచంద్రయ్య, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, పోట్ల రామనరసయ్య, చంద్ర పుల్లారెడ్డి, పైలవాసు దేవరావు, బిక్కు మియా, లింగన్న, ముక్తార్ పాష,మురళి తదితర అమరవీరుల ఆశయ సాధనకై పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల నాయకులు బోర్ర ఎంకన్న, ఈసం చంద్రన్న, కల్తి పాపన్న, పరిశక లక్ష్మన్న, కుంజ రమేష్, కల్తి రామన్న, పూనెం మంగయ్య, ఈసం కృష్ణ, కోడూరి జగన్, దుగ్గి రాంబాబు, ఈసం సమ్మన్న, పూనెం లక్ష్మన్న, సాయం బాబురావు, ధనసరి సమ్మన్న, ఏదూర్ల రామనాథం, జోగ సారన్న, బొమ్మల గౌరయ్య, కుంజా నరేష్, మోకాళ్ళ పోతయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



అన్నపురెడ్డిపల్లి/ చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)– అన్నపురెడ్డిపల్లి, చంద్రగొండ మండలాల్లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు కాంగ్రెస్ నాయకులు, అభిమానులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేసి బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ జిల్లా నాయకులు, చంద్రుగొండ మాజీ జెడ్పిటిసి అంకిరెడ్డి కృష్ణారెడ్డి, జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు పర్సా వెంకటేశ్వరావు, మండల యువజన నాయకులు వేముల నరేష్ బాబు, నాయకులు వేముల రమణారావు, మల్లెల నరసింహారావు, భూక్యా చెన్నయ్య, చల్లా పుల్లయ్య యాదాల వెంకన్న, వనమా శ్రీను, కార్యకర్తలు అభిమానులు మహిళా నాయకురాలు, తదితరులు, పాల్గొన్నారు.

## న్యాయ సేవాధికార సంస్థ సేవలను వినియోగించుకోండి





జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి భానుమతి

**కస్తూరిబా విద్యాలయ బాలికలకు న్యాయ చైతన్య అవగాహన**

జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) – జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సేవలను వినియోగించుకోవాలని సెక్రటరీ జి భానుమతి విద్యార్థునులకు సూచించారు. జాతీయ న్యాయ సేవాధికార దినోత్సవం సందర్భంగా శుక్రవారం జూలూరుపాడు లోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ఏర్పాటు చేసిన న్యాయ చైతన్య కార్యక్రమంలో న్యాయమూర్తి భానుమతి ముఖ్య అతిథిగ పాల్గొని ప్రసంగించారు. ఆమె మాట్లాడుతూ సమాజంలో పేద,బడుగు బలహీన వర్గాలకు ఉచిత న్యాయ సేవలను అందించేందుకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థను వినియోగించుకోవాలని తెలిపారు. లీగల్ సర్వీసేస్ అథారిటీ యాక్ట్ 1987 ప్రకారం ప్రతి సంవత్సరం నవంబర్ 9న జాతీయ న్యాయ సేవాధికార సంస్థ దినోత్సవంను జరుపుకోవడం జరుగుతుందన్నారు.బాల కార్మిక చట్టం ప్రకారం 14 సంవత్సరాలలోపు చిన్నారులను పనిలో పెట్టుకోవడం చట్టరీత్యా నేరమని అన్నారు.విద్యార్థులు చెడు మార్గాలను వీడనాడి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అందుకు క్రమశిక్షణతో కూడిన చదువు,వివిధ రంగాల్లో ప్రముఖులను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.బాలికలు సమాజం పట్ల, న్యాయ చట్టాల పై అవగాహన కలిగి ఉండాలని,మంచి చెడును గుర్తించి బాధ్యతగా మెలగాలని సూచించారు.అనంతరం న్యాయమూర్తి హాస్టల్ ను తనిఖీ నిర్వహించి కిచెన్ రూమ్,స్టోర్ రూమ్ లను పరిశీలించారు.విద్యార్థినిలకు పౌష్టికాహారం,నాణ్యమైన విద్యను అందించాలని ప్రిన్సిపాల్ పద్మజ కు సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి నిరంజన్ రావు, జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, న్యాయవాది తెల్లబోయిన రమేష్, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ,కళాశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన ప్రభుత్వంలో హక్కులు సాధించుకుందాం

**తహసీల్దార్ కి వినతిపత్రం అందజేసిన షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాటసమితి**



పినపాక, సూర్య (మేజర్ న్యూస్)– దగాపడ్డ దళితులారా మేలుకొనండి! ఏకంకాండి . ప్రజాపాలన ప్రభుత్వంలో హక్కులు సాధించుకుందామని షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి ఊరూరా జనచైతన్య యాత్రలు నిర్వహిస్తూ శాంతియుత ర్యాలీలతో మండల తహసీల్దార్ లకు వినతిపత్రాలను అందిస్తుంది . షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు సొంపెల్లి తిరుపతి ఆధ్వర్యంలో శుక్రవారం భారీ ర్యాలీతో పినపాక మండల తహసీల్దార్ కార్యాలయాన్ని చేరుకొని తహసీల్దార్ అద్దంకి నరేష్ కి తమ సమస్యలపై వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దళితనాయకులు తహసీల్దార్ కు తమస్యలను విన్నవిస్తూ రాష్ట్ర జనాభాలో 22 శాతం ఉన్న ఎస్సీ కులస్తులు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నారన్నారు. వెనుకబడ్డ ఏజెన్సీ ప్రాంతంలో అభివృద్ధిలో వెనుకబడ్డది ఎస్సీ కులాలే అన్నారు. ఎస్సీ కులాలకు నివసించే ఇంటికి కరెంటు మీటర్ ఇవ్వాలన్నా ,ఇల్లు మంజూరు చేయాలన్నా నిబంధనల పేరుతో ఆంక్షలు పెట్టి అవమానిస్తున్నారని తమ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారినా, పాలకులు మారిన ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాల స్థితిగతులు మారడం లేదన్నారు. భూమిలేని నిరుపేద ఎస్సీలకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రెండు ఎకరాల భూమి కొనుగోలు పథకం ఉన్నందున భూమి కొనుగోలు పథకం ఎస్సీ నిరుపేద కుటుంబాలకు అమలు చేయాలి. సింగరేణి, కెటిపిఎస్, బీటిపిఎస్ కర్మగారాల్లో ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాల యువతి ,యువకులకు దామాషా ఆధారంగా ఉద్యోగ నియామకం కల్పించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల హామీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అంబేద్కర్ అభయహస్తం రూ.12 లక్షలు పథకం లో నిరుద్యోగులకు, నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత కల్పించాలి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఎస్సీ కులాల జనాభా పెరిగినందున ఎస్సీ కులాల రిజర్వేషన్ 20 శాతం పెంచి విద్యా ,ఉద్యోగ, ఉపాధి, రాజకీయంగా పేదలకు అవకాశాలు కల్పించాలని తహసీల్దార్ కి ఈ సందర్భంగా విన్నవించారు. షెడ్యూల్డ్ కులాల పోరాట సమితి నాయకులు విన్నవించిన సమస్యలపై తప్పక పైఅధికారులకు నివేదిక పంపుతానని తహసీల్దార్ నరేష్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాలపోరాట సమితి జిల్లా యువజన నాయకులు కృపాకర్, జిల్లా నాయకులు కుమ్మరి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి జాడి సుమన్, షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి మహిళా రాష్ట్ర నాయకురాలు జిమ్మిడి సదాలమ్మ, నేతకాని సంఘం జిల్లా నాయకులు జిమ్మిడి శివశంకర్, జాడి రాంబాబు, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు గద్దల వెంకటేశ్వర్లు, గుమాసు గోవర్ధన్, బొమ్మెర శ్రీనివాస్, కిరణ్, ఎస్సీ కులస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



పినపాక, సూర్య (మేజర్ న్యూస్) – మండలపరిధిలోని టీ కొత్తగూడెం గ్రామంలో తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం మైనార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. వారు మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి ప్రదాత, ప్రజా నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుఖ సంతోషాలతో ఉండి ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం రైతుల కోసం రైతు రుణమాఫీ, ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, రూ 500 కే గ్యాస్ సిలిండర్, నిరుద్యోగ ఉద్యోగాలు వంటి చరిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్న గొప్ప ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. అదేవిధంగా రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారంగా సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో ప్రతి ఒక్క హామీలు నెరవేరుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ మాదార్ సాహెబ్, పోత్తూరి వరదయ్య, షేక్ రజాక్ పాషా,జక్కా వెంకటేశ్వర్లు, గిదే వరుణ్, పాడి హేమంత్,చెట్టుపల్లి రాజు, చెట్టుపల్లి రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అధికారికంగా మైనారిటీ సంక్షేమ దినోత్సవాన్ని నిర్వహించాలని ఉత్తర్వు విడుదల

### హర్షం వ్యక్తం చేసిన మైనారిటీ జిల్లా అధ్య క్షులు యాకూబ్ పాషా



**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)-** ఈనెల 11న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మ దినాన్ని పురస్కరించుకొని జాతీయ విద్యాదినోత్సవం, మైనారిటీ సంక్షేమ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేయటం పట్ల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనార్టీ సంక్షేమ సంఘం అధ్యక్షులు యండీ. యాకూబ్ పాషా శు క్రవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేసారు. భారతదేశపు మొట్ట మొదటి విద్యాశాఖ మంత్రి, స్వాతంత్ర్య సమర యోధుడైన మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మ దినాన్ని మైనారిటీ సంక్షేమ దినోత్సవంగా నిర్వహించాలని 2015 లో మైనారిటీ సంక్షేమ శాఖ ఉత్తర్వులు జారీ చేసినప్పటికి, రాష్ట్రంలో ఎక్కడ కూడా మైనారిటీ సంక్షేమ దినోత్సవాన్ని నిర్వహించకుండా నిర్లక్షం చేసారన్నారు. ఈ విషయాన్ని గత నెల 23న ముఖ్యమంత్రి, ప్రధాన కార్యదర్శి, మైనారిటీ కార్యదర్శితో పాటు రాష్ట్ర మైనారిటీ కమిషన్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని, దీంతో స్పందించిన మైనార్టీ సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి తస్పీర్ ఇక్బాల్ గురువారం ఉత్తర్వులు జారీ చేయడము జరిగిందన్నారు. ఈ ఉత్తర్వులు జారీకి సహకరించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ కార్యాలయంతో పాటు అన్నీ ప్రభుత్వ కార్యాలయాల్లో నవంబర్ 11 న జాతీయ విద్యా దినోత్సవం, మైనారిటీ సంక్షేమ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని సూచించారు.

## యువక్రీడాకారిణిని సన్మానించిన మాదిగ జే.ఏ.సి.,బి.యస్.పి.,ఎం.ఆర్.పి.యస్.రాష్ట్ర నాయకులు

### నేషనల్ టేబుల్ టెన్నీస్ క్రీడ అండర్ 24 మహిళా విభాగంకు అర్హత



**కొత్తగూడ అర్బన్,సూర్య(మేజర్ న్యూస్) -** జిల్లా కేంద్రంలోని సింగరేణి ట్రాన్సిషిస్ట్ గెస్ట్ హౌజ్ లో యువక్రీడాకారిణి, సింగరేణి ఉమేన్స్ కాలేజీలో డిగ్రీ మొదటి సంత్సరం చదువుతున్న కొండేటి.నవ్యాను మాదిగ జే.ఏ.సి., బి.యస్.పి., ఎం.ఆర్.పి.యస్. రాష్ట్ర నాయకులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. మణుగూరులో సింగరేణి కాలరీస్ సెక్యూరిటి వింగ్ ఉద్యోగం చేస్తున్న, మాదిగ జే.ఏ.సి.సింగరేణి కాలరీస్ విభాగం ఉద్యోగుల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కొండేటి.షడ్రక్ బాబు కూతురు యూనివర్సిటీ అండర్ 24,టేబుల్ టెన్నీస్ క్రీడలో నేషనల్ గేమ్స్ కు సెలెక్ట్ అయ్యి,ఎందరో యువ క్రీడాకారుణలకు ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్బంగా బి.యస్.సి.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యర్ర.కామేష్ మాట్లాడుతూ నవ్యకు శుభాకాంక్షలు తెలుపుతూ, ప్రభుత్వం యువక్రీడాకారిణిని అన్ని విధాలుగా ఆదుకొని, ప్రోత్సహించాలని కోరారు. మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర జనరల్ సెక్రటరీ,కబడ్డీ అసోసియేషన్ జిల్లా జాయింట్ సెక్రటరీ మోదుగు.జోగారావు మాట్లాడుతూ సింగరేణి కాలరీస్ యువ క్రీడాకారిణిని నవ్య ని ప్రోత్సహించి,మెరుగైన శిక్షణకు సహకరించి, నేషనల్ టేబుల్ టెన్నీస్ లో సెలెక్ట్ అయ్యే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఎం.ఆర్.పి.యస్. ఎం.యస్.పి.జిల్లా కన్వీనర్ నలగట్ల వెంకన్న,ఎం.పి.యస్.పాల్వంచ పట్టణ అధ్యక్షులు గంగపురి శ్రీనివాస్,సింగరేణి కాలరీస్ యస్.సి,యస్.టి.అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గోడ రమేష్ తదితరులు పాలుగోని శుభాకాంక్షలు తెలిపారు.

## కార్మికుల సమస్యల పై అన్ని సంఘాలు కలిసి పోరాటం చేద్దాం

### చారుగుండ్ల రమేష్




**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)-** హైదరాబాద్ లో రిథమ్ కన్వెన్షన్ లో జరిగిన టిఆర్ వి కేవిఎస్ సి ఈసి సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా చారుగుండ్ల రమేష్ పదవి భాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ కార్మికుల, ఉద్యోగుల, ఆర్టిజన్స్ సమస్యలు పరిష్కారం కావాలంటే అన్ని సంఘాలు కలిసి పోరాటం చేద్దాం అని తెలిపారు .ఈ కార్యక్రమంలో కోడూరి ప్రకాష్, రాష్ట్ర అధ్యక్షులు కె వి జాన్సన్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కమలాకర్, యూసుఫ్ ,అజీజ్ ,ప్రభాకర్ ,జన్కో కంపెనీ అధ్యక్షులు రఘోత్తం , రాష్ట్ర ఉపాధ్యక్షులు డి రాంబాబు, ఆర్ శ్రీనివాస్ ,నాయకులు తోట కోటేశ్వర రావు ,ముత్యాల రాంబాబు, ధర్మపురి నాగేశ్వర రావు ,నాదెళ్ల రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సమయానికి ప్రాధాన్యత ఇస్తే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చు

### ప్రాజెక్ట్ ఆఫీసర్ రాహుల్




**సుజాతనగర్,సూర్య(మేజర్ న్యూస్)-** విద్యార్థులు సమయానికి ప్రాధాన్యతను ఇస్తే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని భద్రాచలం ప్రాజెక్ట్ ఆఫీసర్ బి. రాహుల్ అన్నారు. మండలంలో వేపల గడ్డలోని అబ్దుల్ కలాం ఇంజనీరింగ్ కళాశాలలో శు క్రవారం ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జేఎన్టీయూ ప్రొఫెసర్ ఎన్వి రమణ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ చావా లక్ష్మీనారాయణ లతో కలిసి ప్రజ్వల చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంజాయ్మెంట్ తో పాటుగా చదువుకు సైతం సమయాన్ని కేటాయిస్తే మీరు అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చని అన్నారు. పదవ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలలో తెలుగు మీడియం నందు విద్యను అభ్యచించానని,ఇంటర్మీడియట్ లో కష్టపడి చదవడం ద్వారా ఎన్ఐటి వరంగల్ లో ఈఈఈ బ్రాంచ్ నందు సీట్ సాధించానని, అనంతరం సివిల్స్ లో మొదటి అటెంప్ట్ లోనే ఐఎఎస్ సాధించానని తెలిపారు. ప్రతి ఒక్కరు మీ లక్ష్యాన్ని నిర్దేశించుకొని అది సాధించేందుకు కష్టపడాలన్నారు.మూడు నెలల్లో ఐటిడిఎ ద్వారా ట్రైబల్ మ్యూజియం ఏర్పాటు చేస్తున్నామని అది భద్రాచలం రామాలయంకు వచ్చే భక్తులతో పాటుగా విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. సెకండ్ ఇయర్ విద్యార్థులు ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ దయాకర్,అమరావతి ఎడ్యుకేషన్ టెక్నాలజీస్ డైరెక్టర్ రమేష్, హెచ్వోడి లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## సమగ్ర కుటుంబ సర్వేను సవాలుగా తీసుకోండి

### అధికారులతో టెలి కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)-** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను సవాలుగా తీసుకొని విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులను ఆదేశించారు. శు క్రవారం ఆయన సమగ్ర కుటుంబ సర్వే పై జిల్లా అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటి వివరాలను సేకరించి, స్టిక్కర్లను అందించడం శనివారంతో పూర్తయి, అదే రోజు ప్రారంభమవుతుందని అన్నారు. ఇంకా ఎక్కడైనా కుటుంబ గుర్తింపు మిగిలి ఉన్న త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గుర్తించిన కుటుంబ వివరాలను ఆన్లైన్ లో తప్పులు లేకుండా ఖచ్చితమైన సమాచారాన్ని పొందుపరచాలన్నారు. సర్వే వివరాలను కంప్యూటరైజ్ చేయడానికి అనుభవజ్ఞులైన డాటా ఎంట్రీ ఆపరేటర్లను నియమించాలని సూచించారు. దీని ద్వారా సర్వే సంబంధిత వివరాలు సక్రమంగా నమోదు చేయబడతాయన్నారు. ప్రజలను ఈ సర్వేలో పాల్గొనడానికి ప్రోత్సహించేందుకు విస్తృత ప్రచారం చేపట్టాలని, ప్రజలను ప్రతి రోజూ చైతన్యపర్చాలని అన్నారు. ఈ సర్వేలో ప్రతి ఒక్క కుటుంబం పాల్గొనాలని, ఏ ఒక్క ఇంటిని వదలకుండా పకడ్బందీగా సర్వే నిర్వహించాలన్నారు. సర్వే సమయంలో ఎటువంటి సమస్య తలెత్తిన వెంటనే ఉన్నతాధికారులకు, ఎన్యుమరేటర్లు తెలియజేయాలన్నారు.ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్, డిఆర్డిఓ విద్యాచందన, జడ్పీ సీఈవో చంద్రశేఖర్, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, సిపిఓ సంజీవరావు, డీఎల్పీవోలు, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు,తాసిల్దారులు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, ఎంఈఓ లు తదితరులు పాల్గొన్నారు.

## రజాక్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి పుట్టినరోజు వేడుకలు



**కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)-** కొత్తగూడెం ఏరియాలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశానుసారం కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.దీనిలో భాగంగా కొత్తగూడెం ఏరియా సత్తుపల్లి లోని జేవిఆర్,ఓ.సి.పి, కిష్టారం,ఓ.సి.పి, జి.కే ఓ.సి.పి, పీ.వీ.కే, 5బి షాఫ్ట్, స్టోర్స్, ఏరియా వర్క్ షాప్, సివిల్ డిపార్ట్మెంట్, జి.ఎం ఆఫీస్ లో స్వీట్స్ పంచి, కేక్ కట్ చేసారు. మొక్కలు నాటడం, అలాగే గుడిలో అర్చన కార్యక్రమాలు భారీ ఎత్తున నిర్వహించారు. హెడ్ ఆఫీస్ ఆవరణలో శ్రీ జ్యోతి వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రజాక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా, వివిధ హొదాలలో పని చేస్తూ కాంగ్రెస్ పార్టీని ఒక తాటిపై నడిపించి అందర్నీ కలుపుకుంటూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా కృషి చేసారని కొనియాడారు. రేవంత్ రెడ్డి పుట్టినరోజు జరుపుకుంటున్న సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేసారు. ముఖ్యమంత్రి కార్మికుల పక్షపాతి అని , వారు కార్మికుల కుటుంబం మనుగడ కోసం అహర్నిశలు కృషి చేయడంలో వారికి వారే సాటి అన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ త్యాగరాజు, సీనియర్ నాయకులు ఆల్బర్ట్, కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పితాంబరావు, చీఫ్ ఆర్గనైజ్ సెక్రటరీ ఎస్కే గౌస్,ఫిట్ కార్యదర్శిలు, చిలక రాజయ్య, ఎం.డి సత్తార్ పాష, ఈ.మోహన్ రెడ్డి, డి.శంకర్ బాబు,కే.నట్రాజ్, శనగరపు కుమార్, బ్రాంచ్ నాయకులు సకినాల సమ్మయ్య, సంఘవీర ఐమంత్స్, విప్లవ రెడ్డి,పోశం శ్రీనివాస్, కలవల శ్రీనివాస్, వై శంకర్, సాంబమూర్తి వల్లాల, బాలేరు, ఐఎన్టియుసి సెంట్రల్ కమిటీ నాయకులు, బ్రాంచ్ నాయకులు,ఆర్గనైజింగ్ సెక్రటరీలు, ఆల్ కమిటీ మెంబర్స్, నాయకులు, కార్యకర్తలు, డిఎల్ఆర్ కార్మికులు, ఆల్ ట్రేడ్ అప్రెంటిసులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ సాధన సర్వే, జిల్లా వైజ్ఞానిక ప్రదర్శన విజయవంతం చేయాలి

**జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వరా చారి**




**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)-** ఈ నెల 18,19,20 తేదీలలో జరిగే జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన, అలాగే డిసెంబర్ 4వ తేదీన జరిగే జాతీయ సాధన సర్వే ను విజయవంతం చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎం. వెంకటేశ్వరా చారి ఆదేశించారు. జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలలు, అన్ని రెసిడెన్షియల్ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల తో జిల్లా విద్యా శిక్షణా కేంద్రం లో జరిగిన సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 4వ తేదీన దేశవ్యాప్తంగా జరుపబోయే జాతీయ సాధన సర్వే లో అన్ని పాఠశాలల వారు ఉత్సాహంగా పాల్గొని పాఠశాలకు వచ్చిన సర్వే బృందానికి పూర్తి సహాయ సహకారాలు అందించాలని, సర్వే రోజు పిల్లలు, ఉపాధ్యాయులు అందరూ తప్పనిసరిగా పాఠశాలకు హాజరై సర్వే బృందానికి సహకరించాలని సూచించారు. ఈ సర్వే 3,6,9 తరగతుల విద్యార్థినీ విద్యార్థులకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సర్వే ప్రక్రియ, ప్రశ్నల స్వభావం, పాఠశాలల్లో సర్వే కోసం చేపట్టవలసిన కార్యక్రమాలు గురించి జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ. నాగరాజ శేఖర్ వివరించారు. అనంతరం ఈ నెల 18,19,20 తేదీలలో అన్నాపురెడ్డిపల్లి లో జరిగే జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రదర్శించవలసిన ప్రాజెక్టుల గురించి జిల్లా సైన్స్ అధికారి ఎస్. చలపతి రాజు వివరించారు. ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ ఎస్ మాధవరావు మాట్లాడుతూ పదవ తరగతి నామినల్ రోల్స్ నింపడంలో తీసుకోవలసిన జాగ్రతలు వివరించారు. జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అన్ని రెసిడెన్షియల్ పాఠశాలల ప్రిన్సిపల్స్ పాల్గొన్నారు.

# భారత్ స్కౌట్స్ ,గైడ్స్ లో ప్రతిభ సాధించిన బాబుక్యాంప్ విద్యార్థులు



**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** భారత్ స్కౌట్స్,గైడ్స్ ఫౌండేషన్ గోల్డెన్ జూబ్లీ వారోత్సవాలు హరిత ఇకలాజికల్ ఇన్స్టిట్యూట్ పాల్వంచ లో ఘనంగా నిర్వహించారు. జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ సహకారంతో రైలా డ్రాయింగ్ అండ్ మెమరీ పోటీలను నిర్వహించి బహుమతులు అందజేశారు. జిల్లా సెక్రటరీ శ్రీనివాస్ ,జిల్లా కమిషనర్లు ఆనంద్ కుమార్ , నీరజ , అసిస్టెంట్ జిల్లా కమిషనర్ రమాదేవి రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ సుజాత,వివిధ పాఠశాలల స్కౌట్స్ అండ్ గైడ్ కెప్టెన్ రొటీరియన్స్ సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల బాబు క్యాంప్ సాధన గైడ్ వింగ్ విద్యార్థినులు అంజన ప్రియా, తేజస్వినీ, సౌమ్యశ్రీ, ఎస్తేర్, హాసిని , భాను శ్రీ ,నందిని ,ప్రశాంతి పాల్గొన్నారు. వీరు మెమరీ టెస్ట్ , ట్రెక్కింగ్ అంశాల్లో ప్రతిభను కనబరిచి బహుమతులు సాధించారు. చక్కని క్రమశిక్షణతో మంచి అలవాట్లు ,సేవాభావం, నాయకత్వం వంటి లక్షణాలను పెంపొందించేలా విద్యార్థులందరినీ తీర్చిదిద్దడం ఉపాధ్యాయుల బాధ్యత అని పాఠశాల హెచ్ఎం నీరజ తెలియజేశారు. బహుమతులు సాధించిన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు సునందిని , రమాదేవి , స్టెల్లా , షేక్ దస్తగిరి, చందర్ రావు , భీమా , దేవేంద్రర్, సరోజినీ, సీత , శైలజ, రాజేశ్వరి , సాలుకు, సత్యవాణి ,ఉషారాణి లు అభినందించారు.

# కార్మికుల సమస్యలు తీర్చకుండ... పుట్టిన రోజు ఉత్సవాలు ఎందుకు...?





**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించాలి.**

**కాంట్రాక్టు కార్మికుల న్యాయమైన డిమాండ్ లు పరిష్కరించాలి.**

**ఈనెల 9 న హెడ్ ఆఫీస్ వద్ద ధర్నా ను జయప్రదం చేయండి**

**కొత్తగూడెం సింగరేణి సూర్య (మేజర్ న్యూస్)-** కాంట్రాక్టు కార్మికుల కి ఇ ఎస్ ఐ కార్డులు , ప్రతీ నెలా ఏడో తేదీ లోపే జీతాలు చెల్లించాలని కోరుతూ సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం (సీఐటీయూ) ఆధ్వర్యంలో స్థానిక కాంట్రాక్టు కార్మికుల పని ప్రాంతాల్లో సభలు సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి వీరన్న, ఎస్సీకెవెస్ సహాయ కార్యదర్శి భూక్యా రమేష్ మాట్లాడుతూ పుట్టినరోజు ఉత్సవాలు జరుపుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉత్సవాలు పేరిట కోట్ల రూపాయలు ఖర్చు చేసే బదులు సింగరేణి కాంట్రాక్టు కార్మికుల కడుపులు నింపాలని, కనీస వేతనాలు అమలు చేయాలని ,జీవో నెంబర్ 22 ప్రకారం వేతనాలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు . ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సింగరేణి యాజమాన్యం కాంట్రాక్టు కార్మికుల సమస్యల విషయంలో తక్షణమే స్పందించే స్పందించాలని అన్నారు. సింగరేణి యాజమాన్యం ఇఎస్ఐ కార్డులు ఇస్తామని చెప్పి కాంట్రాక్టు కార్మికులను మోసం చేస్తూ కాలయాపన చేస్తుందని విమర్శించారు. ఢిల్లీలో జరిగిన జేబీసీసీఐ సమావేశంలో నిర్ణయం చేసి సింగరేణి యాజమాన్యానికి చెప్పినప్పటికీ నేటి వరకు ఆ ఊసే ఎత్తడం లేదన్నారు. ముందుగా కాంట్రాక్టర్లకు ఇ ఎస్ ఐ కార్డులు ఇవ్వాలంటే ఆరు నెలల కంట్రిబూషన్ ఇవ్వాలని నిర్ణయం చేసినప్పటికీ సింగరేణి యాజమాన్యం ఎందుకు ఇవ్వడం లేదని అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అట్టి సమస్యల పరిష్కారం కోసం ఈనెల 9న హెడ్ ఆఫీస్ వద్ద ధర్నా ను చేపట్టడం జరిగిందనీ, కాంట్రాక్టు కార్మికులు అందరూ తప్పకుండా హాజరు కావాలని పిలుపునిచ్చారు. అదే రోజు సంతకాలతో కూడిన పత్రాన్ని అందజేయాలని , కాంట్రాక్టు కార్మికుల వద్ద నుండి సంతకాల సేకరణ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు లిక్కి బాలరాజు, శ్యామ్, ,సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం (ఎస్సి కే ఎస్ ) నాయకులు భాస్కర్, గుగులోత్ సక్రాం, కిషన్, ప్రభాకర్, లెనిన్, రమేష్, సంజీవ్, నాగరాజు, సంపత్ ,అఫ్జల్, గిరి తదితరులు పాల్గొన్నారు

# కలిమిలో లేమిలో కృతజ్ఞులై జీవించండి

**షేక్ అబ్దుల్ బాసిత్. జమాతే ఇస్లామి హింద్.**



**లక్ష్మీదేవి పల్లి ,సూర్య(మేజర్ న్యూస్)-** కలిమి లో లేమి లో సదా పై వాడికి కృతజ్ఞత తెలుపుతూ జీవించాలని అప్పుడే జీవితం సుఖమయం, ఆనందదాయకం అవుతుంది అని జమాతే ఇస్లామి హింద్ రుద్రం పూర్, రామవరం శాఖ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ బాసిత్ అన్నారు. పవిత్ర శుక్రవారం సందర్భం గా లక్ష్మీదేవి పల్లి పంచాయతీ లోని మస్జిద్ అక్సా లో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ కృతజ్ఞత మానవ సహజమైన గుణం. మనం పంచే ప్రేమకు పశువులు, పక్షులు, కీటకాలు, జీవితాంతం మనతో ఉంటూ, మనం చెప్పినట్లు వింటూ కృతజ్ఞత చాటుతాయని , కాని మనిషి మాత్రం దేవుడు ప్రసాదించిన ఆరోగ్యం, కళ్ళు చెవులు, మాట్లాడే నాలుక, ఆలోచించే మనసు ను మంచి కన్నా చెడుకే అధికం గా వినియోగించి లేని పోని జబ్బులు కొని తెచ్చుకుంటున్నారన్నారు. ఉన్న దాంతో తృప్తి పడుతూ లేనిదాని కోసం పరుగులు తీయకుండా ప్రశాంతంగా జీవించడమే నిజమైన దైవభక్తి అని అన్నారు.చెడుకు దూరంగా ఉంటూ, మంచి వారిగా జీవిస్తూ సమాజం లో మంచిని ప్రేమానురాగాలను వ్యాపింపజేయాలని, దైవం ఇచ్చిన దాన్ని తాను అనుభవిస్తూ, సమాజం హితం కోసం వినియోగించడమే నిజమైన ఆరాధన అని ఇదే అల్లాహ్ కు ఇష్టమైన పని ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం బోధించిన బోధనలను ఆచరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మస్జిద్ మౌలానా అన్వర్ ,అధ్యక్షుడు మౌలానా, రియాజ్, తస్విన్ అలీ , తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు



**అశ్వాపురం సూర్య (మేజర్ న్యూస్)-** మండలంలోని గొల్లగూడెం గ్రామం లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిజన్మదిన వేడుకలను స్థానిక మండల కాంగ్రెస్ శ్రేణుల సమన్వయం, సహకారంతో మండల అధ్యక్షుడు ఒరుగంటి బిక్షమయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి- మిఠాయిలు పంచుతూ ఘనమైన వేడుకగా నిర్వహించారు. అదే వేదికగా ముఖ్యమంత్రి పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం బట్టా మల్లయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించగా అభిమానులు కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో హాజరై రక్తదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలోగాదె కేశవరెడ్డి, బట్టా విజయ్ గాంధీ, గాదె వెంకటరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ బేతం రామకృష్ణ, తూము వీర రాఘవులు, బట్టా సత్యనారాయణ, పోడియం అనిల్, బచ్చు వెంకటరమణ, చెంచల రాము, మొగిల్ల వెంకట్ రెడ్డి,నాగరాజు, బరసు సంపత్, బర్ల కిరణ్, భూతం వెంకన్న, తోట కృష్ణయ్యా, గొల్లపల్లి నరేష్,దునుకు రాము, కోలా శశికాంత్,బొబ్బులు వీరన్న, తోట సత్యనారాయణ, యువజన నాయకులు, కార్యకర్తలు, పార్టీ సోషల్ మీడియా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే వనమా , కూసన వీరభద్రం



**చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)-** మండల పరిధిలోని ఎన్.కె నగర్ గ్రామంలోని కమ్మవారి కళ్యాణ మండపంలో బోయపాటి నాగేశ్వరరావు వరలక్ష్మి దంపతుల కనిష్ట పుత్రుడు స్వదీప్ కుమార్, యశస్విని వివాహ వేడుకలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, బాబు క్యాంపు మాజీ ఎంపీటీసీ , టీబీజీకేఎస్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసన వీరభద్రం పాల్గొని నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అందర్ మేనేజర్ బొజ్జరాజు, డీజీఎంలు పాలడుగు శ్రీనివాస్ , త్రినాథ్, ఎండి హమీద్ , సత్యనారాయణ , రవి, జయరాజు, మహేష్, రఘు, సమ్మయ్య , వైవి రావు తదితరులు పాల్గొన్నారు

## కొత్తగూడెం డిపోలో ఘనంగా ప్రగతి చక్ర త్రైమాసిక అవార్డ్



**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)-** ఖమ్మం రీజినల్ లెవెల్ ప్రగతి చక్ర త్రైమాసిక అవార్డ్స్ ఫంక్షన్ కొత్తగూడెం డిపోలో రీజినల్ మేనేజర్ సరిరాం , డిప్యూటీ రీజినల్ మేనేజర్ పవిత్ర ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. దీనిలో భాగంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన వివిధ డిపోల కండక్టర్లు, డ్రైవర్లు, మెయింటెనెన్స్ సిబ్బందికి అందరికీ అవార్డులు అందజేశారు. ఈ సందర్భమగా రీజనల్ మేనేజర్ అవార్డు గ్రహీతలను అభినందించారు. అందరూ ఉద్యోగులు ఇదే ఉత్సాహంతోన విధిని నిర్వహించి ప్రయాణికులకు మరింత మెరుగైన సేవలు అందించి రీజన్ ని ఆదాయంలో మరింత ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రీజన్లోని అందరి డిపో మేనేజర్లు ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

## సీఎంకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు..



**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్) -** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ, చేనేత, పట్టు పరిశ్రమల శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరరావు పుష్పగుచ్ఛం అందించి శుక్రవారం శుభాకాంక్షలు తెలిపారు ఇటువంటి పుట్టిన రోజులు ఎన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు..

## ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్‌ను సన్మానించిన జిల్లా ఆర్యవైశ్యలు



**కొత్తగూడెం సింగరేణి సూర్య (మేజర్ న్యూస్)-** హైదరాబాద్ లోని అరణ్య భవన్ 6వ ఫ్లోర్‌లో తెలంగాణ ఆర్యవైశ్య కార్పొరేషన్ కార్యాలయాన్నికార్పొరేషన్ మొదటి చైర్ పర్సన్ కల్వ సుజాతగుప్త ప్రారంభించారు. ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం భద్రాద్రి కొత్తగూడెం వైశ్య అతిరధులు వారిని కలిసి అభినందించి శాలువాతో సత్కరించారు, సత్కరించిన వారిలో ఎస్ కే టి గ్రూప్ అధినేత దోసాపాటి వెంకటేశ్వరరావు, ప్రముఖ వస్త్ర వ్యాపారి వసుందర సుమంగళి అధినేత శంకర బాబు, టీటీడీ సత్రం ఛైర్మన్ అత్తులూరి ఉమామహేశ్వర్ రావు, తెలంగాణ రాష్ట్ర దాల్ మిల్స్ అసోసియేషన్ అధ్యక్షులు కొదుమూరి శ్రీనివాస్ రావు, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ కార్యదర్శి కొదుమూరి దయాకర్ రావు, దోసాపటి రాంబాబు, కొంకిమళ్ళ మృత్యుంజయరావు , కొంచెం కృష్ణారావు తదితరులు ఉన్నారు.

## నిరుద్యోగ భృతినీ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలి

### డి.వై.యఫ్.ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట.రమేష్ డిమాండ్



**కొత్తగూడెం అర్బన్, సూర్య(మేజర్ న్యూస్)-** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో హామీ ఇచ్చిన నిరుద్యోగ భృతినీ అమలు చేయాలనీ, రైల్వే రిక్రూట్ మెంట్ లో రిటైర్ అయిన వారికి మరల పోస్టులు ఇచ్చే నిర్ణయాన్ని బీజేపీ, రైల్వే బోర్డు ఉపసంహరించుకోవాలనీ డివైయఫ్.ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక మంచికంటి భవన్ లో డి.వై.యఫ్.ఐ జిల్లా అధ్యక్షుడు లిక్కి బాలరాజు అధ్యక్షతన డి.వై.యఫ్.ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ఎన్నికల హామీలో ఇచ్చిన హామీలను అమలకు నోచుకోవడం లేదని,ప్రధానంగా యువతకు నిరుద్యోగ భృతినీ ఇస్తామని హామీ ఇచ్చి దాని గురించి ఆలోచించడం లేదని వారు ఆరోపించారు. వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో హామీ ఇచ్చిన నిరుద్యోగ భృతినీ అమలు చేయాలనీ, అదే విధంగా రైల్వే రిక్రూట్ మెంట్ లో రిటైర్ అయినా వారికి మరల తిరిగి ఇవ్వాలని బీజేపీ ప్రభుత్వం రైల్వే బోర్డు నిర్ణయం తీసుకోవడం వల్ల నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, వెంటనే ఆ నిర్ణయాన్ని బీజేపీ ప్రభుత్వం, రైల్వే రిక్రూట్ మెంట్ బోర్డు ఎన్నకు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువత సమస్యలపై ఉద్యమాలకు శ్రీకారం చుడతామనీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలకు సిద్ధం అవుతునామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో డి.వై.యఫ్.ఐ జిల్లా కార్యదర్శి కాళంగి హరికృష్ణ, జిల్లా ఉపాధ్యక్షుడు ధరావత్ వెంకన్న, జిల్లా సహాయ కార్యదర్శి బి వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ బంజారా సంగం జిల్లా ఉపాధ్యక్షుడిగా భట్టు సురేష్ నాయక్




**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-** సేవాలాల్ బంజారా సంగం పాల్వంచ మండలం అధ్యక్షుడు భట్టు అశోక్ నాయక్ ఆధ్వర్యంలో జిల్లా మహాసభ నిర్వహించారు. ఈకార్యక్రమంలో సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కొర్ర మోతీలాల్ నాయక్ పిలుపు మేరకు సేవాలాల్ బంజారా సంగం జిల్లా అధ్యక్షుడు లావుడియా ప్రసాద్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడిగా భట్టు సురేష్ నాయక్ ను ఎన్నుకున్నారు. అనంతరం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసాద్ నాయక్ మాట్లాడుతూ గిరిజన సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు. గిరిజన లకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటానే అమలు చెయ్యాలని, గిరిజన రైతులకు రైతు బరోసా, రూ 2 లక్షలు రుణ మాఫీ చేయాలన్నారు. గిరిజన అన్నదాత రైతుకు పంట పండించుకోన పత్తి రైతులకు పత్తి ధర రూ 15వేలు కొనగోలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వమే డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర నాయకులు భూక్య రవి నాయక్ ,పాల్వంచ మండల అధ్యక్షుడు భట్టు అశోక్ నాయక్, భట్టు శివ నాయక్, అజ్మీరా జగదీష్ నాయక్ ,ప్రేమ్ కుమార్ నాయక్ ,భట్టు వెంకటేష్ విద్యార్థి సంఘం జిల అధ్యక్షుడు శ్రీను నాయక్ , రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగాలు హిమాలయ శిఖరాల కన్న గొప్పవి




### నిమ్మల రాంబాబు

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-** మండల పరిధిలోని బంగారు జాల గ్రామంలో సిపిఐ ఎంఎల్-మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో అమరవీరుల వారోత్సవాల సభ నిర్వహించారు. ప్రగతిశీల యువజన సంఘం(పివైల్) మండల అధ్యక్షుడు కుంజా రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు నిమ్మల రాంబాబు మాట్లాడుతూ భారతదేశంలో దోపిడి, పీడన, అణిచివేత ,కులం ,మతం, ప్రాంత భేదాలు లేకుండా మనుషులంతా సమానంగా బతకాలని విప్లవ కారులు ఉద్యమిస్తున్న క్రమంలో. ప్రజా ఉద్యమాలను అణిచి వేయాలన్నారు. ప్రజలను చిరకాలం దోపిడీలో మగ్గేలా ఉంచాలని కుట్రపన్నిన దోపిడీ పాలకవర్గాలు, భూస్వాములు కలిసి. పోలీసులు, భూస్వాముల గుండాలతో దాడులు, బూటకపు ఎన్కౌంటర్లు చేసి వేలమంది విప్లవకారులను, విప్లవకారులకు సహకరించిన ప్రజలను చిత్రహింసలకు గురిచేసి చంపివేశారని, నేటికీ ఆ దుర్మార్గ వైఖరి కొనసాగుతూనే ఉందన్నారు. ఆ...అమరవీరుల త్యాగాలు హిమాలయ పర్వతాల కంటే గొప్పవని, ప్రజలంతా ఐక్యమై దోపిడి ,పీడన, అణిచివేతలకు వ్యతిరేకంగా భలమైన ప్రజా ఉద్యమాన్ని నిర్మించుకోవాలన్నారు. పేదోళ్ల రాజ్యాన్ని సాధించేందుకు కంకణబద్దులు అవ్వాలని అప్పుడే అమరవీరుల ఆశయాలు నెరవేరుతాయని. అదే వారికి అర్పించే ఘనమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు తాటి రమేష్, తాటి రాధ,కోరం కమల, సరియం పద్మ, లలిత, అంజన్ రావు, పరమయ్య, ఈశ్వరమ్మ, భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శనివారం 09 నవంబర్ 2024

## ఇష్టపడి చదినవారు విజయం సాధిస్తారు

### -విజయలో ప్రెషర్స్ డే..




**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)..** విజయ్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రేషర్స్ డే కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని తనికెళ్ళ సమీపంలో గల విజయ ఇంజనీరింగ్ కళాశాల ప్రేషర్స్ డే సందర్భంగా కళాశాలబృందంచే ముందుగా జ్యోతి ప్రజ్వాలన అనంతరం కళాశాల చైర్మన్,వైస్ చైర్మన్ పారుపల్లి. ఉషాకిరణ్,విజయలక్ష్మి,అధ్యాపకుల బృందం విద్యార్ధులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా,,వి.చిన్నయ్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ..తల్లిదండ్రులు తమ పిల్లల బాష్యత్ బాగుండాలని ఎంతో కష్టపడి కూలి నాలి చేసి సంపాదించిన డబ్బుతో చదివిస్తున్నారని వారి నమ్మకాన్ని ఓమ్ము చేయకుండా ప్రతి విద్యార్థి క్రమశిక్షణ తో ఇష్టపడి చదివి బంగారు బౌష్యత్ ను నిర్మించుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు అందరినీ అలరిప చేశాయి.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా ,,అయేషాతరుణం,శ్రీనివాసరావు,అడ్మినిస్ట్రేటివ్ అధికారి దా ఫరీద్ బాబా,వివిధ విభాగాల సిబ్బంది,మొదటి,తృతీయ సంవత్సర విద్యార్థి,విద్యార్థినీలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లో 'భాగం' చేరిక



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్)** : మండల పరిధిలోని గోవిందాపురం ఏ గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు భాగం రాధాకృష్ణమూర్తి శుక్రవారం మధురలోని భట్టి విక్రమార్క క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సమక్షంలోకాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన భాగం రాధాకృష్ణమూర్తికి పార్టీ కండువా కప్పి భట్టి విక్రమార్క సాదరంగా ఆహ్వానించారు. భట్టి విక్రమార్క చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితుడినై ఆ పార్టీలో చేరినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోటీపీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు కలకోట సొసైటీ చైర్మన్ కర్నాటీ రామకోటేశ్వరరావు, భాగం నాగేశ్వరరావు, మాజీ జడ్పీటీసీ మొదుగు సుధీర్ బాబు, ఆ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు భాగం పాపారావు, గండమాల రాయప్ప, ఇస్రం వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## కుల సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

### డాక్టర్ మట్టా రాగమయి దయానంద్





**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ నవంబర్ 8 :** మేజర్ గ్రామ పంచాయతీ పరిధి లోని ఖాన్ ఖాన్ పేట గ్రామంలో శుక్రవారం సత్తుపల్లి మహిళా శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సట్టు పుల్లారావు నివాస గృహం వద్ద సామాజిక ,ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సర్వే కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ పులి సాంబశివుడు మార్కెట్ కమిటీ మహిళా చైర్మన్ భాగం నీరాజ ప్రభాకర్ చౌదరి గ్రామపంచాయతీ ఈవో నందిశెట్టి నాగేశ్వరరావు , ఆర్ ఐ , ఇరిగేషన్ సూపర్డెంట్ , అంగనవాడి సిబ్బంది మేజర్ గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో శ్రావణ్ కుమార్‌కు అక్షరాభ్యాసం

### -తల్లిదండ్రుల సమక్షంలో అక్షరాభ్యాసం చేయించిన

### -ఉపాధ్యాయురాలు నాగమణి బచ్చలకూరి



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల పరిధిలోని కోనాయిగూడెం గ్రామం అంగన్వాడి కేంద్రంలో దేగాటి నాగేంద్రబాబు - ఊహ ముద్దుల కుమారుడు శ్రావణ్ కుమార్ కు అక్షరాభ్యాసం ఉపాధ్యాయురాలు నాగమణి సమక్షంలో నిర్వహించారు.ఈ సందర్భంగా టీచర్ నాగమణి మాట్లాడుతూ...పిల్లలకు అక్షరాభ్యాసం చేయించడం సంతోషం అన్నారు. అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాసం చేయించుకున్న అనేకమంది ఉన్నతమైన విద్యను అభ్యసించారని అన్నారు.ఆరోగ్యం ఆహారంతో పాటు అక్షరాలు అంగన్వాడిలో నేర్పించడం జరుగుతుందన్నారు.మూడు సంవత్సరాలు దాటిన పిల్లలను అంగన్వాడీ కేంద్రంలో చేరిపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కర్ల పూజ రాణి,పెంద్ర అపర్ణ,కర్ల మైబుబు,లింగన్న బోయిన వరలక్ష్మి,ఉల్లోజి తిరుపతమ్మ,కస్తాల వెంకట రాములు,వడ్లమూడి నారమ్మ,ఆయా రెంటాల సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

## కుల సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించిన:- శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్



**వైరాసూర్యమేజర్ న్యూస్:ు-**

వైరా మండలం స్నానాల లక్ష్మి పురం గ్రామంలో దేశంలోనే కనివిని ఎరుగని రీతిలో తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన సామాజిక, ఆర్థిక, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) కార్యక్రమాన్ని నూతి వెంకటేశ్వర్లు కళావతి కుటుంబం నుంచి కుటుంబ సర్వే ఫారాన్ని ఎమ్మెల్యే చేతుల మీద పూరించి ప్రారంభించిన శాసనసభ్యులు రాందాస్ నాయక్. ఎమ్మెల్యే మాట్లాడుతూతెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రాహుల్ గాంధీ మాట మేరకు దేశంలోనే కనివిని ఎరగని రీతిలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక ఆర్థిక ఉపాధి రాజకీయ మరియు కుల సర్వే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని తీసుకొచ్చి అన్ని కులాలకు వాళ్ళ ఆర్థిక పాఠం వాళ్ళ స్థితిగతులను పరిశీలించడానికి వారి అభివృద్ధికి తోడ్పడడానికి ప్రభుత్వం తదుపరి కార్యాచరణను యావత్ తెలంగాణ ప్రజలకు అన్ని విధాల దోహదపడుతుందని ఈ సర్వేని తీసుకువచ్చింది అని వివరించారు.. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, మాజీ మార్కఫైడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, దొడ్డ పుల్లయ్య, దాసరి దానియేలు, సూరంపల్లి రామరావు, రాంపూడి రోశయ్య, మట్టూరి వెంకటేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ సుతాకాని జైపాల్, పొదిల హరినాథ్, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్, బోళ్ళ గంగారావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బిడికే రత్నం, పాలెటి నరసింహారావు, పల్లపు కొండలు, మల్లు రామకృష్ణ, పెద్దపోలు లక్ష్మయ్య, శీలం చంద్రశేఖర్ రెడ్డి, షేక్ సైదా, పోట్టపల్లి శ్రీను, పణితి సైదులు, నరవనేని అశోక్, తోటకూర జగ్గయ్య, చింతనిప్పు మాధవరావు, కన్నెగంటి నాగేశ్వరరావు, మొరంపూడి మధు, కర్నాటి హనుమంతరావు, తెళ్ళురి వీరయ్య, ముత్తరపు డేవిడ్, శీలం నాగిరెడ్డి, గణేష్ ఎమ్మార్వో, ఎంపీడీవో, డిఎల్పిఒ, ఎంఈఓ, తదితర అధికారులు, పాల్గొన్నారు.

## సోషలిస్ట్ సమాజాన్ని నిర్మించటమే అమరవీరులకు అర్పించే నిజమైన నివాళి

### – సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు అమరలపూడి శరత్




**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

భూమి, బుక్తి, దేశ విముక్తి కోసం సాగిన పోరాటంలో అమరులైన వారి ఆశయా సాధన కోసం సోషలిస్టు సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని సిపిఐ ఎమ్ ఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి శరత్ అన్నారు. శుక్రవారం గుడిపాడు లో జరిగిన అమరవీరుల వర్ధంతి సభ ల సందర్భంగా మండల నాయకులు . శ్రీను అధ్యక్షత న జరిగిన సదస్సు లో వారు పాల్గొని వారు మాట్లాడుతు పెట్టుబడి దారి దోపిడీ సమాజాన్ని ఓడించి కార్మిక, కర్షక కష్టాజీవుల స్త్రీ ల సమాన హక్కు ల కోసం ఉద్యమాలను ఉధృతం చేయాలనివారు అన్నారు. ప్రజలపై జరుగుతున్న పెట్టుబడిదారీ దోపిడిని , భూస్వామి పెత్తందార్ల అణిచివేత దోపిడీ నీ ఓడించాలని వారు అన్నారు. దేశంలో జరుగుతున్న దోపిడి విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న విప్లవకారులను వేల మందిని హత్య చేసారని నేడు కూడా పెట్టుబడి దారి భూస్వామ్య వ్యతిరేక విధానాలకు పోరాడుతున్న విప్లవకారులను కాల్చి చంపుతున్నారని వారు అన్నారు. వీటి మీద ఎటువంటి న్యాయ విచారణ లేకుండా చేస్తున్నారనీ కోర్టు లను పాలకులకు అనుకూలంగా ఉపయోగించుకుంటున్నారని వారు అన్నారు. దేశ సంపాదను ఆదానికి, అంబానికి తాకట్టు పెడుతున్నారని వారు అన్నరు.విప్లవ ఉద్యమం లో రామనర్సయ్య, చంద్రాపుల్ల రెడ్డి, బత్తుల వెంకటేశ్వరరావు,రాయల సుభా చంద్రబోస్, డి. వి కృష్ణ, దొరన్న,ఎల్లన్న, చంద్రశేఖర్, లాంటి ఎంతో మంది అమరాత్వం పొందరిని వారు అన్నారు.వారి ఆశయ సాధనకోసం కృషి చేయాలని వారు అన్నారు.ఈ కార్యక్రమం లో దుర్గ, చెల్లమ్మ, రజిని, రంగమ్మ,సీత, వెంకటలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**-ముఖ్య అతిథులుగా పాల్గొన్న జనరల్ సెక్రటరీ త్యాగరాజన్ , ఏరియా ఉపాధ్యక్షులు రజాక్.**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

స్థానిక సింగరేణి కిష్టారం ఓపెన్ కాస్ట్ మైన్ లో ఐ.ఎన్.టి.యు.సి ఫిట్ సెక్రటరీ బాలాజీ ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా జనరల్ సెక్రెటరీ త్యాగరాజన్ , కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ పాల్గొని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా కిష్టారం ఓసి ప్రాంగణంలోని శ్రీ కనకదుర్గ దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కిష్టారం ఓసి ఉద్యోగులు ఏర్పాటు చేసినటువంటి కేక్ కటింగ్ చేసి సింగరేణి ఉద్యోగులందరి తరపున శుభాకాంక్షలు తెలియజేశారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇండిపెండెంట్ గా రాజకీయ ప్రస్థానం మొదలై 2006 లో జడ్పిటిసి గా , 2007 లో ఎమ్మెల్సీ గా , 2009 లో ఎమ్మెల్యే గా , 2018 లో ఎంపీ గా , 2021 కాంగ్రెస్ పార్టీ పి.సి.సి అధ్యక్షులుగా పార్టీ బాధ్యతలు తీసుకొని తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాట్లు కీలక పాత్ర పోషించారని కాంగ్రెస్ అధిష్టానం నమ్మకంతో రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు అప్పగించారని కొనియాడారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పరిపాలనలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి , రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు బట్టి విక్రమార్క , రాష్ట్ర సమాచార , రెవెన్యూ , గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , సత్తుపల్లి శాసన సభ్యురాలు మట్ట రాఘమై దాయానంద్ ,కోల్ బెల్ట్ ప్రజా ప్రతినిధుల సహాయ సహకారాలతో సింగరేణి సంస్థ అద్భుతమైన పురోగతిని సాధించిందని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం సహాయ సహకారాలతో సింగరేణి సంస్థ విస్తరించి ఉన్న జిల్లాలలో నిరుద్యోగ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా సింగరేణి సంస్థలో ప్రైవేట్ ఓబీ రిమూవల్ కంపెనీలలో స్థానికులకు 80 % ఉద్యోగాలు ఇప్పించే విధంగా యాజమాన్యం నుంచి సర్కులర్ ఇప్పించడం జరిగిందని తెలియజేశారు. అదేవిధంగా సింగరేణిలో నూతనంగా 441 ఉద్యోగులకు నియామక పత్రాలు అందజేశారని , మార్చి నెల నుండి ఇప్పటివరకు సుమారుగా 786 మంది కి కారుణ్య నియామక పత్రాలు అందజేశారని తెలియజేశారు. సంస్థ సీ అండ్ ఎం.డి ఆదేశాల మేరకు సుమారు 2000 మందిని ఎక్స్టర్నల్ , ఇంటర్నల్ , ఖాళీగా ఉన్న పోస్టులలో ఉద్యోగులకు ప్రమోషన్లు ఇచ్చే విధంగా తగు చర్యలు తీసుకున్నారని తెలియజేశారు. నిరుద్యోగ యువతీ యువకుల వయసు పెంపు విషయంలో ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ అభ్యర్థన మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు 35 నుండి 40 వరకు వయోపరిమితి పెంపు కు సహకరించారని తెలియజేశారు. సింగరేణి




ఉద్యోగులకు ఉచిత ప్రమాద బీమా 1 ఒక కోటి రూపాయల వరకు వర్తింపజేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం సహా సహకారాలతో సింగరేణి సంస్థ ఒప్పందం చేస్తుందని తెలియజేశారు. సింగరేణి సంస్థలు గదా ఆర్థిక సంవత్సరం నిర్దేశించినటువంటి ఉత్పత్తి లక్ష్యం 70 మిలియన్ టన్నులకు గాను గతంలో ఎన్నడూ లేని విధంగా ఉద్యోగుల సహాయ సహకారాలతో 70.02 ఉత్పత్తి సాధించడం జరిగిందని తెలియజేశారు. ఈ సందర్భంగా సింగరేణి ఉద్యోగులకు దసరా కానుకగా 33 % ప్రాఫిట్ బోనస్ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని తెలియజేశారు. ప్రతి ఉద్యోగి సుమారు రెండు లక్షల నుండి మూడు లక్షల వరకు తీసుకున్నారు అని తెలియజేశారు. గతంలో ఎన్నడు లేని విధంగా కాంట్రాక్ట్ కార్మికులకు 5,000 రూపాయలు దసరా కానుకగా ప్రకటించి సుమారు 30 వేల కుటుంబాల్లో ఆనంద ఉత్సాహాన్ని కలగజేశారని తెలియజేశారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువత కోసం సింగరేణిలో వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రం మందమర్రి , రామగుండంలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు .స్థానికంగా ఉన్న సమస్యలపై మాట్లాడుతూ కిష్టారం ఓపెన్ కాస్ట్ మైన్ లో కంపెనీ మిషనరీని ప్రవేశపెట్టి , కంపెనీ మిషనరీ తో మాత్రమే బొగ్గు ఉత్పత్తి చేయాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. అనంతరం కిష్టారం ప్రాజెక్ట్ ఆఫీసర్ నరసింహారావు , మేనేజర్ రామకృష్ణ లను కలిసి ఉద్యోగుల పల సమస్యలపై చర్చించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు.సి బ్రాంచ్ నాయకులు తీగల క్రాంతికుమార్ , బట్టి విక్రమార్క , నాగ ప్రకాష్ , పోగుల నాగేశ్వరరావు ఫిట్ సెక్రటరీ జె.వి.ఆర్ సి.హెచ్.పి ఎండి.అశ్వక్ , డి.శ్రీనివాస్ , పోశం శ్రీనివాస్ , కలవల శ్రీనివాస్ , ఎండి.అఫ్రోజ్ , కాప హేమంత్ , అవునూరు రాజేశ్వరరావు , రాంసాగర్ , బాలయోగి , నరసింహారాజు , సిహెచ్ శ్రీధర్ , గడల రాజశేఖర్ , అక్బర్ పాషా , ఎం.రాజశేఖర్ , మేడిపల్లి బాలరాజు , నజీర్ , జి.శ్రీనివాస్ , మోగిని అన్వర్ , జే.బద్రు , జితేందర్ రెడ్డి , వామనమూర్తి , చంద్రశేఖర్ , ఎదునూరి హరి , కార్తీక్ , భవాని భ్రమరాంబ , ఏం.పిచ్చయ్య , సర్వే నరేష్ , కమల్ పాషా , కొంగ కొమురయ్య , నరసింహ , స్వామి , బాజీ సాహెబ్ మరియు ఇతర ముఖ్య నాయకులు , ఉద్యోగులు , డి.ఎల్.ఆర్ కార్మికులు పాల్గొన్నారు.

# ప్రతిపక్షాల మొసలి కన్నీళ్లు ప్రజలు నమ్మేపరిస్థితి లేదు

**-కొనుగోలు కేంద్రాల వద్ద ఇబ్బంది పెడితే చర్యలు తీసుకుంటాం**

**-విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన మంత్రి శ్రీనివాసరెడ్డి**

**-రాష్ట్ర రెవిన్యూ,గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**






ప్రతిపక్షాల మొసలి కన్నీళ్లు ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ,సమచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మండలం లోని పలు గ్రామాలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.మండల కేంద్రంలో కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు.సీఎం రేవంత్రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్ ను కట్ చేసి వేడుకలు ప్రారంభించారు.ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ…ఈ ఏడాది కనివిని ఎరగని రీతిలో ధాన్యం పండిందని అన్నారు.రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు కేంద్రాల ను ఏర్పాటు చేసిందని అన్నారు.సన్న దాన్యానికి రూ.500 బోనస్ ఇస్తున్నామని అన్నారు. గత పది ఏళ్లలో వారి పరిపాలన రైతులను ఏ విధంగా ఆదుకున్నారో అందరూ చూసేమని ఉన్నారు. ఇప్పుడు ముసల కన్నీరు కారుస్తున్నారని అన్నారు.55 వేల మెట్రిక్ టన్నులు వస్తాయని అన్నారు. రైతులను ఎక్కడ ఇబ్బంది పెట్టవద్దని అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. కేంద్రాల వద్ద రైతులను ఇబ్బంది పెడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం నేలకొండపల్లి గురుకుల బాలికల పాఠశాలలో సందర్శించారు. విద్యార్థినులతో ముచ్చటించారు. సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. భోజనం బోధన ప్రసతి ఇతరత్రా విషయాలు స్వయంగా తెలుసుకున్నారు. పాఠశాలను కలియతిరిగారు. వంట గదిలో డైనింగ్ హాలు, వంటలు,కూరగాయలు పరిశీలించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు.

ఉన్నతంగా ఎదగాలని మంత్రి ఉద్బోధించారు. నాణ్యమైన భోజనం అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. డైట్ చార్జీలు పెంచి విద్యార్థులకు కడుపునిండా భోజనం చేసేలా చర్యలు చేపట్టారన్నారు. మంత్రి సొంత ట్రస్టు ద్వారా ఆరో ప్లాంట్ ద్వారా సాగునీటిని అందిస్తున్నందుకు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో నరసింహారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు కాంగ్రెస్ నాయకులు శాఖమూరి రమేష్ దేనికి జానకి రామయ్య కొర్లకుంట నాగేశ్వరరావు రాయపూడి నవీన్ బచ్చలకూరి నాగరాజు,జెర్రిపోతుల అంజని,కొమ్మినేని విజయ్, గరిడేపల్లి రామారావు, కుక్కల హనుమంతరావు,జి సత్యనారాయణ కొమ్మూరి నరేష్,మార్తి కోటి,లక్కం ఏడుకొండలు,కడియాల నరేష్,వల్లాల రాధాకృష్ణ, రాధాకృష్ణమూర్తి,మైసా శంకర్,బోయిన వేణు తదితరులు పాల్గొన్నారు.

# స్వామియే శరణమయ్యప్ప

**- అయ్యప్ప స్వామి వారి పూజా కార్యక్రమాల్లో కుటుంబ సామేతంగా పాలెపు రామారావు**

**- అన్న ప్రసాద కార్యక్రమాలకు రూ, 20 వేల రూపాయలు నగదును వితరణ చేసిన పాలెపు**

**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ నవంబర్ 8 :**



మండల పరిధి చెన్నూరు గ్రామానికి చెందిన మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, చెన్నూరు సొసైటీ అధ్యక్షులు పాలెపు రామారావు ఇటీవల అయ్యప్ప మాలధారణ వేసుకున్న విషయం పాఠకులకు విదితమే అందులో భాగంగా శుక్రవారం మధిర రోడ్డులో గల నాగు బండి శ్రీనివాసరావు నూతన భవనము లో అయ్యప్ప భక్తుల్లో ఒకరిగా పాలెపు సతీ సమేతంగా స్వామివారిని దర్శించుకుని అయ్యప్ప స్వామి పూజ కార్యక్రమాల్లో వారి కుటుంబ సభ్యులు నిమజ్ఞులు అయినారు అందులో భాగంగా అయ్యప్ప స్వామి మాలధారణ భక్తులకు స్వామి వారి తరఫున అన్న ప్రసాద వేడుకలకు రూ 20 వేల రూపాయల నగదును స్వామి వారికి సమర్పించారు ఈ కార్యక్రమంలో పాలెపు రామారావు స్వామి అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కాటేపల్లి రజనీకాంత్ స్వామి వేణు స్వామి తదితర స్వాములు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం భట్టిని కలిసి కృతజ్ఞతలు

**- తెలిపిన తెలంగాణ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫోరం జిల్లా కమిటీ బాధ్యులు**

**-హాస్టల్ విద్యార్థులకు డైట్, కాస్మెటిక్ ఛార్జీలు పెంచడం పట్ల హర్షం**



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డైట్ చార్జెస్, కాస్మోటిక్ చార్జెస్ పెంచడంపై తెలంగాణ వసతిగృహ సంక్షేమ అధికారుల ఫోరం (టి.హెచ్.డబ్ల్యు .ఓ .ఎస్) ఖమ్మం జిల్లా తరపున, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ని మధిరలోని వారి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి టి. హెచ్. డబ్ల్యు .ఓ .ఎస్. ఫోరమ్, ఖమ్మం జిల్లా తరపున ధన్యవాదములు, కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ పెంచిన డైట్ చార్జెస్, కాస్మెటిక్ చార్జెస్ కి సంబంధించిన వివరాలు విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు సవివరంగా వివరించాలని, పెంపుకు సంబంధించిన ఫ్లెక్సీలు ప్రతి హాస్టల్లో ప్రదర్శించాలని, పౌష్టిక ఆహారంతో కూడిన కొత్త మెనూ పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టి హెచ్. డబ్ల్యు. ఓ. ఎస్., ఫోరమ్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోటపాటి.రుక్మారావు, కార్యదర్శి నెల్లూరి.నాగేశ్వరరావు, కోశాధికారి కె.తిరుపతిరావు, మధిర లోకల్ హెచ్.డబ్ల్యు .ఓ .స ఈ.శ్రీనివాసరావు, జి.వెంకటేశ్వర్లు, ఎస్.కె.సలీం, కె.శృతి తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శనివారం 09 నవంబర్ 2024

## రైతులను పట్టించుకోని రేవంత్ సర్కార్

**– ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలి,– సిపిఎం నాయకులు .**




**సత్తుపల్లి మేజర్/ వేంసూర్ సూర్య న్యూస్.**
రైతులను రేవంత్ రెడ్డి సర్కార్ పట్టించుకోవటంలేదని, ప్రభుత్వం మొద్దు నిద్ర వేడాలని మండల సిపిఎం నాయకులు, రైతులు విమర్శించారు. మండలంలో రైతుల పండించిన వరి పంటను ఇంతవరకు ఏ ఒక్క దాన్యం కొనుగోలు కేంద్రంలో ఒక్క గింజను కూడా రైతుల నుండి కొనుగోలు చేయలేదని, రైతులు చేతికి వచ్చిన పంటను కల్లాలు కొనుగోలు కేంద్రాల్లో పోసి హాలో లక్షణ అంటున్నారని వాపోయారు కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో రైతులు దళారులకు దాన్యం విక్రయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. మండలంలో ఆర్భాటంగా ఐకెపి 9 సెంటర్లలో రేవంత్ సర్కార్ రైతులను మభ్య పెట్టేందుకే ఆర్భాటానికి కేంద్రాలను ప్రారంభించిందన్నారు. కొరుకోళ్ల కేంద్రాల్లో ఉన్న రైతుల ధాన్యాన్ని వెంటనే కాటాలు వేయాలని కోరుతూ శుక్రవారం తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. అనంతరం తాసిల్దార్ కు వింత పత్రాన్ని అందజేశారు.

## రైతు కూలీలపై తేనెటీగల దాడి

**– పత్తి చేలో మహిళా కూలీలపై దాడి చేసిన తేనెటీగలు**



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**
రైతు కూలీలపై తేనెటీగలు దాడి చేసి గాయపరిచిన ఘటన పెనుబల్లి మండలంలో చోటుచేసుకుంది. పెనుబల్లి మండలం మండాలపాడు గ్రామానికి చెందిన ఓరుగంటి చిన్న యాలాద్రి అనే కౌలు రైతు పత్తి చేనులోకి15 మంది కూలిలు పత్తి తీసేందుకు వెళ్లారు. పత్తిని సేకరించే సమయంలో అకస్మాత్తుగా తేనె టీగలు మహిళా కూలీలపై ఒక్కసారిగా కౌలు రైతు ఓరుగంటి చిన్న యాలాద్రి, మరో ఆరుగురు మహిళ కూలీలపై దాడి చేసాయి. రైతు ఓరుగంటి చిన్న యాలాద్రి, పడగల వెంకటమ్మ, సాంబారు రాణి, జవ్వాది పుష్పావతి, మంగ తాయారు, ఓరుగంటి రమణమ్మ లు తేనెటీగల దాడికి గురయ్యారు. తేనెటీగల దాడిలో గాయపడిన కూలీలను పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఓరుగంటి చిన్న యాలాద్రి, పడిగల వెంకటమ్మ, సాంబారు రాణి, జవ్వాది పుష్పావతి, ఓరుగంటి రమణమ్మలకు అధిక సంఖ్యలో తేనెటీగలు కుట్టడంతో పరిస్థితి విషమంగా ఉండడంతో సత్తుపల్లి ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.

## పెనుబల్లి ప్రభుత్వాసుపత్రిలో చిన్న పిల్లల వైద్య సేవలు

**–బాధ్యతలు చేపట్టిన డాక్టర్ బి.వి.రెడ్డి.**



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**
పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చిన్న పిల్లల వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయి. శుక్రవారం చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ బి. వెంకటేశ్వర రెడ్డి పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో బాధ్యతలను చేపట్టారు. చిన్నపిల్లలకు అన్ని రకాల వైద్య సేవలు అందించబడుతుందని ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని ఆసుపత్రి ప్రధాన వైద్యులు డాక్టర్ కిరణ్ కుమార్ తెలియజేశారు.

## కార్తీకపౌర్ణమి సందర్భంగా...తెలుగు రాష్ట్రాల స్థాయిలో...

**–ఒంగోలు జాతి ఎద్దుల బల ప్రదర్శన పోటీలు**

**–పోస్టర్ ను ఆవిష్కరించిన మంత్రి శ్రీనివాసరెడ్డి**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
కార్తీకపౌర్ణమి సందర్భంగా ఖమ్మం జిల్లా,నేలకొండపల్లి మండలం లోని, రాజేశ్వరపురం గ్రామంలో ఒంగోలు జాతి ఎద్దుల బలప్రదర్శన పోటీలు నిర్వహించనున్నారు. ఈనెల 12 నుంచి 15 వరకు జరగనున్న ఎద్దుల బలప్రదర్శన పోటీలకు సంబంధించిన పోస్టర్ ను రాష్ట్ర రెవిన్యూ,గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు.తొలి రోజు పోటీలను మంత్రి ప్రారంభించనున్నట్లు నిర్వహాకులు తెలిపారు. రెండు రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో ఒంగోలు జాతి ఎద్దుల బల ప్రదర్శన కు వస్తాయని నిర్వహకులు తెలిపారు. పోటీలకు సహకరిస్తున్న మంత్రి కి నిర్వహకులు కృతజ్ఞతలు తెలిపారు.ె ంతు సంబురాలకు అధిక సంబ్యలో హాజరై విజయంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వరపురం సొసైటీ చైర్మన్ తన్నీరు కృష్ణమూర్తి, మాజీ సర్పంచ్ ఎర్రబోయిన నరసయ్య,మాజీ ఉప సర్పంచ్ చిట్యాల రమేష్,దండ సత్యనారాయణ,దండ వెంకటేశ్వర్లు ,రెడ్డిబోయిన నవీన్,సునీల్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు పేద ప్రజలకు అందే దిశగా

**– సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే...**



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**
ప్రభుత్వ పథకాలు పేదలకు అందే దిశగా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహించాలని తాహసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్, ఎంపీడీవో రురావత్ రమాదేవి లు కోరారు. ఎన్యూమురేటర్లు, సూపర్వైజర్లకు సామాజిక, ఆర్థిక,విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేపై శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదికలో ప్రొజెక్టర్ ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్యూమురేటర్లు సర్వేలో చేపట్టాల్సిన విధివిధానాలపై మార్గదర్శకాలను సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలన్నారు. సర్వే చేపట్టే క్రమంలో జ్ఞానం, నైపుణ్యంతో పాటు తమ ప్రవర్తన వైఖరి సున్నితంగా ఉండవలసిన అవసరం ఉందని వారు హితవు పలికారు. ప్రజల జీవితాలకు సంబంధించిన విషయం కాబట్టి ప్రొఫార్మాను క్షుణ్ణంగా చదివి ఎలాంటి తప్పులు లేకుండా వివరాలను పొందుపరచవాలని వారు సూచించారు. ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకొని ఇచ్చిన ఫారాలలో సమాచారాన్ని క్రోడీకరించాలన్నారు. తొందరపాటుతో కాకుండా అప్రమత్తంగా ఉంటూ ఓపిగ్గా మన బాధ్యతగా విధులు నిర్వహించాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో గిర్ధావర్ గుగులోతు లక్ష్మణ్, ఎంపీఓ వ్యాకరణం వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి, సిబ్బంది పాల్గొన్నారు.

## పాలేరు డివిజన్ లోరూ.12.40 కోట్ల పరిహారం మంజూరు

**–12,346 మంది రైతులు... 12,403 ఎకరాల నష్టం**

**–కూసుమంచి ఏడీఏ బీ.సరిత**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
పాలేరు డివిజన్ లో పంట నష్టపరిహారం రైతుల ఖాతాలలో జమ చేసినట్లు కూసుమంచి వ్యవసాయ సహాయ సంచాలకులు బీ.సరిత అన్నారు. మండలం లోని పైనంపల్లి, నేలకొండపల్లి లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం పరిశీలించారు. అనంతరం రైతు వేదిక లో వ్యవసాయ విస్తీరణాధికారులతో సమావేశం ను నిర్వహించారు. మండలంలోని చెరువుమాధారం గ్రామానికి చెందిన నల్లగొండ యల్లయ్య అనే రైతు కు పైనంపల్లి రెవిన్యూ పరిధిలో ఉన్న ఎకరం పంట వరదల కారణంగా తీవ్రంగా నష్టపోయామని వివరాలు అందించారు.పూర్తి స్థాయిలో నష్టం జరిగినప్పటికీ పరిహారం అందలేదని ఏడీఏ కి వివరించారు.క్షేత్ర స్థాయిలో పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ఏవో ను ఆదేశించారు.ఈ సందర్భంగా విలేకర్లతో మాట్లాడుతూ...పాలేరు డివిజన్లో 12,346 మంది రైతులకు చెందిన 12,403 ఎకరాల పంట నష్టం జరిగినట్లు తెలిపారు. ఎందుకుగాను ప్రభుత్వం 12.40 కోట్లు పరిహారం మంజూరు చేసినట్లు పేర్కొన్నారు.వీటిని బాధిత రైతుల ఖాతాలో జమ చేసినట్లు తెలిపారు. సాంకేతిక కారణాల వలన ఆయా రైతులకు చెందిన ఖాతాల సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించుకునేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల వ్యవసాయ అధికారి.యం.రాధా, వ్యవసాయ విస్తరణాధికారులు అవినాష్,దుర్గ భవాని,బి. శిరీష తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నారాయణ ప్రీమియర్ లీగ్ క్రీడోత్సవాలు

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో నారాయణ ప్రీమియర్ లీగ్ క్రీడోత్సవాలు గురువారం ఖమ్మం నారాయణ విద్యాసంస్థల ఏజీఎం ఎస్. యోగారాంకి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాటా్లడుతూ క్రీడలు శారీరక, మానసిక ఎదుగు దలకు తోడ్పడుతాయని నారాయణ పాఠశాలలో విద్యతో పాటు క్రీడారంగంలో తమ ప్రతిభ కనబరిచే విధంగా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పి అమలోద్భవి, రేఖ ,కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్, డిన్స్ మాధవరావు, రమేష్ ,ఎవో కిషోర్, చందు ,పిఈటిలు, చందు ,రాముతో పాటు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రతి కుటుంబం, పౌరుల అవసరాలు తెలుసుకోవడానికి కుటుంబ సమగ్ర సర్వే...

-రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి

-దేశానికే రోల్ మోడల్‌గా తెలంగాణ రాష్ట్రం.. మంత్రి

-ఖమ్మం రూరల్ మండలం కోట నారాయణపురం లో కుటుంబ సమగ్ర సర్వే ను ప్రారంభించిన మంత్రి





**ఖమ్మం (సూర్య బ్యూరో):** రాష్ట్రంలోని ప్రతి కుటుంబం సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ సర్వే కి కుటుంబ సమగ్ర సర్వే చేపట్టినట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రి, ఖమ్మం రూరల్ మండలం కోట నారాయణపురం గ్రామంలో కుటుంబ సమగ్ర సర్వే ప్రక్రియను ప్రారంభించారు. గ్రామంలోని షేక్ ఇస్మాయిల్ ఇంటికి వెళ్లి, సమగ్ర సర్వే ప్రారంభించారు. సర్వే లో సూచించిన ప్రశ్నలు అడిగి, నమోదు చేయించారు. మరింత అభివృద్ధి కి స్పష్టమైన ప్రణాళిక రచనకు సర్వే అని, ఎటువంటి అపోహలు లేకుండా సర్వే కు ప్రజలు సహకరించాలని మంత్రి అన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రతి కుటుంబం, వార్డు, గ్రామం, నియోజకవర్గ%శీ%, జిల్లా సమగ్ర సర్వే చేపట్టితే, ఏ వర్గానికి ఏం కావాలో తెలుస్తుందని, ప్రభుత్వానికి ఆ దిశగా చర్యలకు అవకాశం కలుగుతుందని అన్నారు. సమగ్ర సర్వే మొక్కుబడిగా కాక, క్షుణ్ణంగా చేయాలనే తలంపుతో ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుందని మంత్రి తెలిపారు. 75 కాలంలతో కుటుంబ సర్వే చేపట్టడం జరుగుతుందని, దీనివల్ల కులం, మతం అన్నదాని కంటే, సమాజంలో ప్రతి కుటుంబం/పౌరునికి ఏ అవసరాలు ఉంటాయో, ఏ ప్రాంతానికీ, ఏ ఊరికి ఏం అవసరాలు ఉన్నాయో పూర్తిగా తెలుస్తుందని, తద్వారా పరిష్కారానికి మార్గం చూడొచ్చని మంత్రి అన్నారు. జిల్లాలో 536335 కుటుంబాలను గుర్తించినట్లు, ఇండ్ల జాబితా పూర్తితో వీటి సంఖ్య పెరగవచ్చని అన్నారు. ప్రతి 150 కుటుంబాలకు ఒక ఎన్యుమరేషన్ బ్లాక్ గా చేపట్టినట్లు, మొత్తం 3654 ఎన్యుమరేషన్ బ్లాకులుగా చేసి, 3810 మంది ఎన్యుమరేటర్లు, ప్రతి 10-15 మంది ఎన్యుమరేటర్లకు ఒక సూపర్వైజర్ చొప్పున 317 మంది సూపర్వైజర్లు, ప్రతి నియోజకవర్గానికి ఒక సీనియర్ అధికారిని ఇంచార్జి గా, ప్రతి మండలానికి జిల్లా అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించినట్లు మంత్రి అన్నారు. ఏరోజుకారోజు చేపట్టిన సర్వేని కంప్యూటర్ లో ఫీడింగ్ కు చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. బడుగు, బలహీన, దళిత, గిరిజన వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని మంత్రి అన్నారు. దేశంలోనే ఆదర్శంగా రాష్ట్రాన్ని నిలపాలని, అధికారులు, ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయమే కాక, బాధ్యతగా నిర్వర్తించాలని, ఏ చిన్న పొరపాటు, తప్పిదం జరగకుండా పూర్తి పారదర్శకంగా పూర్తి చేయాలని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా ఎన్యుమరేటర్లకు మంత్రి సర్వే కిట్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, మండల ప్రత్యేక అధికారిణి/జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, నియోజకవర్గ అధికారి/అదనపు డిఆర్డీవో నూరొవుద్దీన్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఖమ్మం రూరల్ తహసీల్దార్ రాంప్రసాద్, ఎంపిడిఓ కుమార్, ఎంఇఓ శ్రీనివాసరావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి గ్రామంలో ఘనంగా సీఎం రేవంతరెడ్డి జన్మదినవేడుక..

-సింగరేణిలో రోగులకు పండ్లు పంపిణి..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి నవంబర్8)తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకను శుక్రవారం సింగరేణి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో రేవంత్‌రెడ్డి ఫోటోతో ఉన్న ప్రత్యేకమైన కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణి చేశారు. స్థానిక పీహెచ్‌సీలో నాయకులు రోగులకు పండ్లు, బ్రెడ్‌ను అందజేశారు. ఈసందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పేదల పక్షపాతి రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అవ్వటం శుభపరిణామన్నారు. 10 ఏండ్లు అధికారం వెలగబెట్టిన కేసీఆర్ ఏ పథకంను సంపూర్ణంగా అమలు చేయలేదన్నారు. రేవంత్‌రెడ్డి సీఎం అయి ఏడాది గడవకముందే ఇచ్చిన 6 గ్యారంటీలలో నాల్గు అమలు చేసి చూపారని కొనియాడారు. మునుముందు మరిన్ని పథకాలు అమలుతో అభివృద్ధి, సంక్షేమ రాజ్యం అవతరించనుందన్నారు. ఈకార్యక్రమంలో సోసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు,కాంగ్రెస్ నాయకులు బానోత్ రాంమ్మూర్తి, పగడాల మంజుల, తలారి చంద్రప్రకాశ్, ఇమ్మడి తిరుపతిరావు,అడ్డగోడ ఐలయ్య,మేదరి వీరప్రతాఫ్,నర్సింగ్ శ్రీనివాసరావు, సురేందర్‌మనియార్, దారావత్ భద్రునాయక్, గుగులోత్ శ్రీను, మల్లెల నాగేశ్వరరావు,దారావత్ వినోద్,బానోత్ హిరాలాల్,గుగులోత్ భీముడు, ఎండీ.యాకూబ్‌అలీ, గౌస్‌పాష, ఎండీ.హనీఫ్,తాజుద్దీన్,కడియాల సుధాకర్,గుగులోత్ మంగ్యా ,వాంకుడోత్ గోపాల్,ఆదెర్ల రాములు, చాగంటి చిన్న, జర్పుల ప్రసాద్,తొగరు రమేష్,ఈరు తదితరులు పాల్గన్నారు.

## పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ, వన సమారాధన కరపత్రాలు విడుదల



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

పెనుబల్లి గ్రామ గౌడ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 10వ తేదీన తాసిల్దార్ కార్యాలయం ఎదురుగా ఏర్పాటుచేసిన బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ మహొత్సవం, మండల స్థాయి గౌడ కార్తీకమాస వన సమారాధన నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా విగ్రహ ఆవిష్కరణ మహొత్సవ, వన సమారాదన కరపత్రాలను శుక్రవారం పెనుబల్లి మండల గౌడ పెద్దలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండల గౌడ పెద్దలు పంది వెంకటేశ్వరరావు, ఇవి రమేష్, బొర్రా కోటేశ్వరరావు, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, వేముల రవికుమార్, బొర్రా వెంకటేశ్వర్లు, బొర్రా బాబు, వంక నిరంజన్, గోదా శ్రీనివాసరావు, చీపి నరసింహారావు, వంగా దామోదర్, వేముల కృష్ణారావు, మల్లెల రాజా, చిలక బత్తుల చెన్నారావు, మిద్దె స్వామి, బొర్రా కనకారావు, గోదా చెన్నారావు, వంగా ముత్యాలు, చీపి కృష్ణ, మల్లెల రాంబాబు, చలమాల రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**



తిరుమలాయపాలెం మండల పరిధిలోని పిండిప్రోలు తిప్పారెడ్డిగూడెం పాతర్లపాడు హైదర్ సాయి పేట. సబ్ స్టేషన్ లో మరమ్మత్తుల కారణంగా గ్రామాలలో శనివారం విద్యుత్ అంతరాయం ఏర్పడనున్నదని విద్యుత్ శాఖ ఏ ఈ ఆర్ భాస్కంరావు ఓ ప్రకటనలో తెలిపారు ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్తు అంతరాయం ఉన్నందున విద్యుత్ వినియోగదారులు తమకు సహకరించాలని ఆయన కోరారు

## సింగరేణిలో ముమ్మరంగా సీసీఐ పత్తి కొనుగోళ్లు..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి నవంబర్8) మండల కేంద్రంలోని సీసీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోళ్ళను శుక్రవారం ముమ్మరంగా చేపట్టింది. లక్ష్మిప్రియ కోటక్ జిన్నింగ్ మిల్ ఏర్పాటు చేసిన సీసీఐ కొనుగోలు కేంద్రానికి 45 వాహనాలలో పత్తిని రైతులు తీసుకవచ్చారని ఇల్లందు మార్కెట్ కమిటీ కార్యదర్శి నరేష్ తెలిపారు. సీసీఐ బయ్యర్లు వాటిని పరిశీలించి 29 వాహనాలలోని పత్తిని కొనుగోలు చేశారన్నారు. మిగతా వాటిని నిబంధనల ప్రకారం కొనుగోలు చేస్తామన్నారు. కొనుగోళ్లు పారదర్శకంగా జరుగుతున్నాయనానస్త్ర. రైతులు మధ్యదళారిలతో నష్టపోకుండా సీసీఐ కేంద్రాన్ని ఏర్పాటు చేసిందని దానిని రైతు సోదరులు వినియోగించుకోని మద్దతు ధర పొందాలని కోరారు ఈకార్యక్రమంలో రంజిత్, మున్నీర్ తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన ఇండ్ల బాధితులు ఆదుకోవాలి

-డిఆర్‌ఓకి వినతి పత్రం

**ముదిగొండ, సూర్య మేజర్ న్యూస్:-**



ముదిగొండ మండలం నేషనల్ దారి కి అడ్డుగా ఉన్న గుట్టలను తొలగించేందుకు హైవే పవర్ మెక్ సంస్థవారు పేల్చిన బాంబు బ్లాస్టింగ్ ల వల్ల దెబ్బతిన్న ఇండ్లకు వెంటనే నష్టపరిహారం ఇవ్వాలని శుక్రవారం ఖమ్మం జిల్లా రెవిన్యూ అధికారిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డిఆర్‌ఓ మాట్లాడుతూ నేషనల్ హైవే వారితో మాట్లాడి సంబంధించిన తహసీల్దార్ తో విచారణ జరిపి బాధితులకు నష్టపరిహారం ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ కొమ్మూరి స్వాతి, మార్కపూడి శ్రీనివాసరావు, కొమ్మూరి వెంకయ్య, నీరజ, దిగుట్ల ఉమా, కందుకూరి తులసి, రాజేశ్వరి, మల్లారపు నాగమణి భారతి తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

-ఎంపీడీఓ. యం. యర్రయ్య

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



సమగ్ర సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని నేలకొండపల్లి ఎంపీడీఓ. యం. యర్రయ్య సూచించారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం సూపర్వైజర్లకు, ఎన్యుమరేటర్ల కు శిక్షణ ఇచ్చారు. సర్వే కు సంబంధించిన మెటిరియల్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మండలం లోని 32 గ్రామ పంచాయతీలలో సర్వే ను విజయవంతంగా పూర్తి చేయాలని అన్నారు. మొత్తం 158 మంది ఎన్యుమరేటర్లు,30 మంది సూపర్వైజర్ల ను నియమించినట్లు తెలిపారు. 149 బ్లాక్ లలో సర్వే ను వెంటేనే ప్రారంభించాలని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినట్లు తెలిపారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జె.మానిక్ రావ్,మండల పంచాయతీ అధికారి శివ. ఈజీఎస్ ఏపీవో.సునీత, ఐకేపీ ఏపీయం ఆశోక్ రాణి,మండల రెవిన్యూ ఇన్సెపెక్టర్ అలస్యం మధుసూదన్రావు,మండల విద్యాధికారి. బీ.చలపతిరావు పాల్గొన్నారు.

# సాంఘిక సంక్షేమ హాస్టల్ సమస్యల పరిష్కారానికి చర్యలు.....

**-రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**-దానవాయిగూడెం సాంఘీక సంక్షేమ హాస్టల్‌ను సందర్శించిన మంత్రి పొంగులేటి**








**ఖమ్మం (సూర్య బ్యూరో):**
దానవాయిగూడెం సాంఘీక సంక్షేమ హాస్టల్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.శుక్రవారం మంత్రి ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని దానవాయిగూడెంలో పర్యటించి సాంఘీక సంక్షేమ హాస్టల్ ను సందర్శించి డైనింగ్ టేబుల్ లు, కుర్చీలను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, గడిచిన వరదల సమయంలో రెసిడెన్షియల్ పాఠశాల మునగడం చాలా బాధ కలిగించిందని, ఆ సమయంలో ప్రిన్సిపాల్ తో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ వరద ప్రభావిత చర్యలు తీసుకున్నామని, దీనికి కృషి చేసిన ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులను మంత్రి అభినందించారు. పిల్లలకు రెసిడెన్షియల్ పాఠశాలలో డైనింగ్ టేబుల్స్, చైర్లు లేక ఇబ్బంది పడుతున్నారని పి.ఎస్.ఆర్. ట్రస్టు ద్వారా వాటిని నేడు అందజేస్తున్నామని మంత్రి తెలిపారు. పాఠశాలలో గ్రౌండ్ లో లెవల్ ఉండటం, విద్యుత్ సరఫరా, కాంపౌండ్ వాల్ సమస్య పరిష్కారం కోసం 2 కోట్ల 80 లక్షలతో ప్రతిపాదనలు రూపొందించి అమలు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పాఠశాల భవనం పనులు పూర్తయ్యాయని, పెండింగ్ ఉన్న చిన్న, చిన్న పనులు త్వరగా పూర్తి చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. జనరేటర్ కాకుండా సోలార్ పవర్ పెడితే తక్కువ మెయింటెనెన్స్ ఖర్చుతో వినియోగించుకోవచ్చు అని, దీని ప్రతిపాదనలు రూపొందించి సమర్పించాలని మంత్రి సూచించారు. పాఠశాల కాంపౌండ్ వాల్, గ్రౌండ్ సమస్య త్వరితగతిన పరిష్కరిస్తామని అన్నారు. ప్రజా ప్రభుత్వం విద్య, వైద్యానికి పెద్ద పీట వేసిందని అన్నారు. పేద వర్గాలకు చెందిన పిల్లలకు మంచి విద్య అందించి వారిని ఉన్నత స్థాయికి తీసుకుని రావాలని అన్నారు. పిల్లలు బాగా చదువుకొని మంచి స్థాయికి ఎదిగితే తల్లిదండ్రులు, టీచర్లు ఆనందపడ్తారని అన్నారు. ప్రస్తుతం ఉన్న వనరులు వినియోగించుకుంటూ మంచి మార్గంలో నడుస్తూ, టీచర్ల బోధలను సక్రమమైన మార్గంలో తీసుకుంటూ పిల్లలు గొప్ప స్థాయికి చేరుకోవాలని మంత్రి సూచించారు.కార్యక్రమానికి ముందు ముఖ్యమంత్రి జన్మదినం పురస్కరించుకుని మంత్రి విద్యార్థినులతో కలిసి కేక్ కట్ చేశారు.అనంతరం మంత్రి విద్యార్థినులతో కలిసి అల్పాహారం తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపాల్ విజయదుర్గ, డిసిఓ రాజ్యలక్ష్మి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రక్త బంధాన్ని మరిచి రక్తం చిందించే లాగా ఇరు వర్గాల దాడి

**- కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న మహిళ**

**-విచక్షణారహితంగా పెద్దమనుషుల సమక్షంలో సొంత రక్తసంబంధుకులే దాడి**

**- మానవత్వం మంట కలుస్తున్న వేళ ఎటు పోతుంది సమాజం**




**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**
30 సంవత్సరాల క్రితం ఉమ్మడి కుటుంబంలో వ్యవసాయ బోరు పొత్తుల విషయంలో జరిగిన ఘర్షణ ఇప్పటికీ రెండు కుటుంబాల మధ్య ఘర్షణ రగులుతూనే ఉంది బాధితులు తెలిపిన వివరాలు ప్రకారం మండల పరిధిలోని సోలిపురం గ్రామపంచాయతీ హలావత్ తండాలో మూడు రోజుల క్రితం బానోతు సత్తు, బోడి దంపతులకు గణేష్, నరేష్ ఇద్దరు సంతానం కాగా కాయ కష్టం చేసుకుని వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్న కుటుంబం పై అదే తండాకు చెందిన సొంత కుటుంబ సభ్యులే 30 సంవత్సరాల క్రితం తమ తండ్రిని చంపారు అన్న నేపంతో బానోతు రవి, బానోతు శ్రీను, బానోతు శివ, అనువారు విచక్షణ అహితంగా పెద్దమనుషుల సమక్షంలో నలుగురుపై కర్రలతో దాడి చేయగా స్పృహ కోల్పోయిన కుటుంబ సభ్యులను మృతి చెందారని వదిలేసి వెళ్లగా కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న వారిని చికిత్స నిమిత్తం ఆ గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు 108 వాహనం ద్వారా ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతున్న వారి పరిస్థితి విసమించడంతో ఖమ్మం నగరంలోని ప్రశాంతి ప్రైవేట్ హాస్పిటల్ ఐ సి యు లో చికిత్స పొందుతున్నారు.గతంలో ఆ కుటుంబంతో మాకు ప్రాణం అని ఉందని పలుమార్లు పోలీస్ స్టేషన్ నీ ఆశ్రమించామని సత్తు కుటుంబ సభ్యులు తెలుపుతుండగా ఉమ్మడి కుటుంబంలో వ్యవసాయ బోరు విషయంలో మా తండ్రి బానోత్ కాలు, ని కొట్టి చంపారని బానోతు శ్రీను, రవి,శివ,మౌనిక ఆరోపిస్తున్నారు. పెద్ద మనుషుల సమక్షంలో తమపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారని ప్రాణాపాయ స్థితిలో పోలీస్ స్టేషన్ ఆశ్రయించి చికిత్స నిమిత్తం ఖమ్మం వెళ్ళామని బానోతు శ్రీను కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ విషయంపై 2 వర్గాలు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా సంఘటన స్థలాన్ని చేరుకొని పూర్తి విచారణ జరిపి బాధితులపై కేసు నమోదు చేయాల్సిన పోలీసులు ఎలాంటి చర్యలు చేపట్టలేదని ఇరు వర్గాలపై కేసు నమోదు చేయడంపై పలు విమర్శలు వస్తున్నాయి పూర్తి విచారణ జరిపించి సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేసి వారికి న్యాయం చేయాలని బాధితులు వేడుకుంటున్నారు.

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బెల్లం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన కార్యక్రమాన్ని పురస్కరించుకుని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బెల్లం శ్రీనివాస్ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు తెలంగాణ ప్రజల కోసం, తెలంగాణ అభివృద్ధి పరిరక్షణ కోసం పోరాడేలా రేవంత్ రెడ్డి సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ప్రత్యేక పూజలు చేయించారు. తిరుమలాయపాలెం మండల కేంద్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను మండలం కాంగ్రెస్ , నాయకులు, కార్యకర్తల మధ్య కేక్ కటింగ్ చేసి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు జరిపారు. జై కాంగ్రెస్ జై రేవంత్, నినాదాలతో అనుచరులు హొరెత్తించారు. ఈ కార్యక్రమం గ్రామీణ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి జన్మదిన వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బెల్లం శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఎల్లకాలం ఆరోగ్యంగా ఉండాలని, కాంగ్రెస్ పార్టీని శక్తివంతంగా తయారు చేసి తెలంగాణను పరిరక్షించాలని రాష్ట్ర అభివృద్ధి కోసం ఎంత పరితపిస్తారో, అలాగే నిలబడి కొట్లాడుతారని ఈ సందర్భంగా అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి కొప్పుల అశోక్. మద్దులపల్లి మార్కెట్ డైరెక్టర్ నల్లమల ప్రతాప్. గోళ్ళలింగయ్య .షేక్.కరీం. సుదర్శన్. రమేష్.ఎలకొండశ్రీను.నాగరాజు. షేక్.నజీర్.షేక్.సల్మాన్.. షేక్ .నగులుమీరా. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చింతల సుజాత కుటుంబాన్ని పరామర్శించిన సఖి జాతీయ మహిళా మండలి నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
ఖమ్మంలో వైయస్సార్ నగర్ కాలనీలో నివాసముంటున్న చింతల సుజాత కుటుంబాన్ని సఖీ జాతీయ మహిళామండలి నేషనల్ ఫౌండర్ చైర్మన్ నరాల సత్యనారాయణ పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చింతల సుజాత భర్త రవికుమార్, కూతురు లేఖ శ్రీ,, కొడుకు వెంకట్ సఖి జాతీయ మహిళా మండలి నుండి పెద్ద సంఖ్యలో మహిళలు వెళ్లడం వల్ల మాకు ఇంత పెద్ద కుటుంబం ఉన్నదా అని మమ్మల్ని పట్టుకొని బాధపడిన సంఘటన జీవితంలో మర్చిపోలేమన్నారు.చింతల సుజాత కు 3 బస్తాల డిక్కీల బియ్యం, వాళ్ల పిల్లల చదువులకయ్యే ఖర్చులు భరిస్తామని ఫౌండర్ అండ్ చైర్మన్ చైర్మన్ నరాల సత్యనారాయణ తెలియజేశారు.సఖి జాతీయ మహిళా మండలి నేషనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ చింతల సుజాత కుమారుడు వెంకట్ ఇంజనీరింగ్ చదువుతున్నాడని,కూతురు లేఖ శ్రీ డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్నదని. వారికి చదువుకయ్యే ఖర్చులను సఖీ జాతీయ మహిళా మండలి భరిస్తుందని ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ తెలియజేశారు ఈ కార్యక్రమంలో అనికా గౌరీ, రాయల సంధ్య, గంగుల శ్రీదేవి, దండమూడి గిరిజ, దిరిశాల ఉమా , మహేశ్వరం మాధవి, దుగ్గిరాల కోటేశ్వరి, సున్నం దీప్తి, అన సూర్య, ఎస్ నాగమణి, రేణుక, కల్వకుంట్ల శాంతి, బల్లెం స్వరూప, కేశవపట్నం రాజ్యలక్ష్మి, ఊటుకూరు సింధు, రమాదేవి, రమణి, వేగినాటీ ఉమాదేవి ,షేక్ చాంద్ బి, కొత్తగా చేరిన మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అరుదైన సేవలు అందించడంలో ప్రసూన హాస్పిటల్ ఒక అడుగు ముందుకు

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**





ఇటీవల పాల్వంచ కు చెందిన రహీం రోడ్డు యాక్సిడెంట్ జరగా తలకి తీవ్రమైన గాయం కావడంతో ఖమ్మంలోని పలు ఆసుపత్రిలో వైద్య చికిత్స కోసం రాగ (ఎమర్జెన్సీ) మెదడు తీవ్రంగా దెబ్బ తినడంతో పలు ఆస్పత్రి వారు నిరాకరించగా వెంటనే ప్రసూన హాస్పిటల్ యాజమాన్యం బాల భాస్కర్ రెడ్డి చరవాణి ద్వారా తెలిపిన వెంటనే డాక్టర్ ఫరాజ్ న్యూరో సర్జన్ ఆధ్వర్యంలో సర్జరీని నిర్వహించి విజయవంతం చేసి రహీం కి మరో ప్రాణం పోశారు.తరునంతరం రహీం తను కోలుకొన్న వెంటనే డాక్టర్ ఫరాజ్ యాజమాన్యం డాక్టర్ బాలభాస్కర్ రెడ్డి కి కుటుంబ సభ్యులతో కలిసి శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ ఫరాజ్ మాట్లాడుతూ.మన ఖమ్మంలోని నేను ఉండటం ఇలాంటి చికిత్స అందించడం నా అదృష్టం అన్నారు. ఏఎఫ్ఎంసి పుణే నందు సేవలందించాను ఇలాంటి ఎమర్జెన్సీ కేర్ కేసులు విజయవంతం చేసిన అదేవిధంగా ఖమ్మంలో ఇలా న్యూరో సర్జరీ సేవలందించడం చాలా ఆనందనీయం అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రసూన హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ బాలభాస్కర్ రెడ్డి, న్యూరో సర్జన్ ఫరాజ్, జనరల్ మేనేజర్ పాషా, వీరకుమార్, నాగరాజు, నాగేశ్వరరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ఆర్జేసి కృష్ణ జన్మదిన వేడుకలు

**ఖమ్మం (సూర్య బ్యూరో):**





బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,ఎస్.బి. ఐ.టి., ఆర్జేసి విద్యా సంస్థల అధినేత గుండాల కృష్ణ జన్మ దిన వేడుకలను శుక్రవారం ఖమ్మం లో ఘనంగా నిర్వహించారు.తొలుత కృష్ణ దంపతులు స్థానిక శివాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఆర్జేసి కళాశాలలో నిర్వహించిన కార్యక్రమం లో పాల్గొని కేక్ కట్ చేశారు.అనంతరం పలు పార్టీల నాయకులు,విద్యా సంస్థల యజమానులు,ప్రజా సంఘాల నాయకులు కృష్ణ నీ కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఆర్జేసి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఏ. లింగయ్య,జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. లక్ష్మీపతి,ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ పసుమర్తి రాంమోహన్,బిఆర్ ఎస్ నాయకులు యర్రా అప్పారావు, డి.రవినాయక్, బొజెడ్ల రాంమోహన్, ప్రవేట్ డిగ్రీ కళాశాలల సంఘం అధ్యక్షులు మద్ది ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు కిరణ్ ,మున్నూరుకాపు సంఘం నాయకులు మాటేటి రవి,పసుపులేటి వెంకట్,బిఆర్ఎస్ యువజన విభాగం నగర ప్రధాన కార్యదర్శి మాటేటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు...

# ముఖ్యమంత్రి జన్మదినం పురస్కరించుకొని రక్తదాన శిబిరం





**సూర్యా ప్రతినిధి ఖమ్మం**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా శుక్రవారం విజయశ్రీ బ్లడ్ బ్యాంక్ అధినేత డాక్టర్ కూరపాటి ప్రదీప్ ఆధ్వర్యంలో జరిగిన "రక్తదాన శిబిరం"ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ ప్రారంభించి స్వయంగా రక్తదానం చేశారు. తుమ్మల యుగంధర్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా స్థానిక ఖమ్మం ప్రభుత్వ హాస్పటల్ లోని రోగులకు ఆహారం పండ్లు అందజేసిన సాధు రమేష్ రెడ్డి డాక్టర్ కూరపాటి ప్రదీప్ , ఆసుపత్రి సూపరిడెంట్ కార్యక్రమం లో నాలం సతీష్, సురేష్, బెల్లంకొండ వాసు తదితరులు పాల్గొన్నారు.

# ఫైనాన్షియర్ల "పైసా"చికత్వం

## -రోజురోజుకి పెరుగుతున్న దా"రుణాలు"

**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-**



సామాన్యుల జీవితాలతో మైక్రో ఫైనాన్స్ దందా ఆటలాడుకుంటుంది.ం ోజు రోజుకి మైక్రో ఫైనాన్షియర్ల ఆగడాలు మితిమీరుతున్నాయి.వారి వేధింపులు తాళలేక ఎంతోమంది ఆత్మహత్యలకు పాల్పడుతున్న, అవమాన భారంతో కొన్ని కుటుంబాలు ఊరు విడిచి వెళ్తున్న,నా దారి రహదారి నేను తగ్గేదే లే అంటూ ఫైనాన్షియర్ల పైశాచికత్వం మాత్రం పీక్ స్టేజ్ కి వెళ్తుంది.పురుషులు,స్త్రీలు అనే తేడా లేకుండా అసభ్య పదజాలంతో బహిరంగంగా దూషిస్తూ దాడులకు దిగుతున్నారు. వివరాల్లోకెళితే మండల పరిధిలోని కేశవపురం గ్రామంలో బాసాటి సురేష్ అనే యువకుడు తన ఆర్థిక అవసరాల నిమిత్తం అధిక వడ్డీ అయినా తల్లాడ,వైరా లో ఉన్న మైక్రో ఫైనాన్స్ సంస్థల నుండి ఐదుగురు సభ్యులతో గ్రూపుగా ఏర్పడి,వాయిదాల పద్ధతిలో చెల్లించే విధంగా రుణాలు తీసుకోవడం జరిగిందని తెలిపాడు.కుటుంబ అవసరాల రిత్య అనుకున్న సమయానికి వాయిదా కట్టకపోయేసరికి మైక్రో ఫైనాన్స్ రికవరీ ఏజెంట్లు అసభ్యకరంగా మాట్లాడుతూ, పరువు తీసే విధంగా ప్రవర్తించడంతో అవమానభారం భరించలేక మనస్థాపం చెంది ఆత్మహత్యకు సైతం పాల్పడే విధంగా ప్రేరేపించారని ఆయన తెలిపాడు.గ్రామస్తుల సహకారంతో వైద్యం చేయించుకొని ఇంటికి తిరిగి వచ్చిన వెంటనే మైక్రో ఫైనాన్స్ రికవరీ ఏజెంట్లు తిరిగి తమ వేధింపులు ప్రారంభించడంతో,డయల్ 100 కి సమాచారం ఇవ్వడంతో పాటు,స్థానిక కమ్యూనిస్టు నాయకుల దృష్టికి సమస్యను తీసుకెళ్లాలని తెలిపాడు.

# మహిళలు చైన్ స్నాచర్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలి

## -కార్తీక మాసంలో దేవాలయాలకు వెళ్లె మహిళలకు దొంగల పట్ల అవగాహన కల్పించిన టౌన్ ఎస్ఐ సంధ్య





**మధిర, సూర్య మేజర్ న్యూస్:**

కార్తీక మాసం సందర్భంగా దేవాలయాలకు వెళ్లే మహిళలు చైన్ స్నాచర్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని మధిర టౌన్ ఎస్ఐ సంధ్య మహిళా భక్తులకు అవగాహన కల్పించారు. శుక్రవారం మధిర శివాలయం వద్దకు వచ్చిన మహిళతో ఆమె మాట్లాడుతూ కార్తీక మాసంలో మహిళలు ఎక్కువగా దేవాలయాలకు ఏ సమయంలోనైనా వెళుతుంటారని అలాంటప్పుడు మహిళలు మెడలో ధరించే ఆభరణాల పట్ల జాగ్రత్తగా ఉండాలని దారి పొడవునా వెళ్లేటప్పుడు ఎనక ముందు గమనిస్తూ ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు వాహనాలపై వెనక నుండి గాని ముందు నుండి గాని వస్తున్నప్పుడు వారిని ఒక కంట కనిపెట్టాలని వారి పట్ల అనుమానం వచ్చిన యెడల వెంటనే కేకలు వేస్తూ నలుగురికి తెలిసినట్లు చేయాలని మరియు 100 డయల్ చేసి సమాచార ఇవ్వాలని ఆమె సూచించారు

# తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సమన్వయంతో ఉంటేనే విద్యార్థుల భవిష్యత్తు బాగుంటుంది..

## -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**-విద్యాలయాలకు స్వచ్ఛంద సంస్థలు ఇచ్చే వసతులను సక్రమంగా ఉపయోగించుకోవాలి.. జిల్లా కలెక్టర్**

**-స్వచ్ఛంద సంస్థలు ప్రభుత్వ స్కూల్ లను ఎంచుకొని పరిపూర్ణంగా సౌకర్యాలు కల్పించాలి.. జిల్లా కలెక్టర్**







**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి పరిచి సౌకర్యాలు కల్పించడంలో స్వచ్ఛంద సంస్థలు భాగాస్వాములు కావాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పిలుపునిచ్చారు. కలెక్టరేట్ లోని ప్రజ్ఞ మీటింగ్ హాల్ లో శుక్రవారం విద్యాశాఖకు సహకరిస్తున్న ప్రభుత్వేతర సంస్థల (ఎన్జిఓలు) ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ముందుగా స్వచ్ఛంద సంస్థల పనితీరు, భవిష్యత్ ప్రణాళికలను ప్రతినిధులు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలను ఎన్జిఓల భాగస్వామ్యంతో మరింత అభివృద్ధి చేయాలని తెలిపారు. ఇకపై పూర్తిస్థాయిలో ఆయా సంస్థలను సమన్వయ పరచి ఆయా పాఠశాలలలో అవసరాలను వాటికి తగిన సంస్థలతో సహకారాన్ని పొందటానికి వారి ద్వారా సమకూరిన వస్తువుల నిర్వహణ విషయంలోనూ ముందస్తుగా తగిన ప్రణాళికతో వ్యవహరించాలని సూచించారు. తోడ్పాటు అందించే సంస్థలతో సమన్వయం చేయాలని జిల్లా సిఎంఓ యలగందుల రాజశేఖర్ ను కలెక్టర్ ఆదేశించారు. స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మాట్లాడుతూ, ప్రభుత్వం తరపున తొలిసారిగా ఇటువంటి చొరవ చూపి అందరిని ఒక వేదిక పైకి తేవటం అభినందనీయమని, తమ అభిప్రాయాలు తెలుసుకుని సానుకూలంగా స్పందించినందుకు కలెక్టర్ కు అభినందనలు తెలిపారు. హెల్పింగ్ హాండ్స్ పురుషోత్తమరావు ఎంబిబిఎస్ సీట్ సాధించిన నిరుపేద విద్యార్థి కలెక్టర్ చేతుల మీదుగా చెక్ అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ట్రైనీ కలెక్టర్ మ్రిణాల్ శ్రేష్ట , జిల్లా సిఎంఓ యలగందుల రాజశేఖర్, వివిధ ఎన్జిఓ సంస్థల ప్రతినిధులు బాబు, పసుమర్తి రంగారావు, డాక్టర్ కాపా మురళీకృష్ణ, సుధాకరరావు, పురుషోత్తమరావు తదితరులు పాల్గొన్నారు.